నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 06, డిసెంబర్ 2025 16 పేజీలు






2వ పేజీలో..

## క్రీడలతో వ్యక్తిత్వ వికాసం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ రూరల్ డిసెంబర్ 05, ప్రభాతవార్త: క్రీడలతో వ్యక్తిత్వ వికాసం, శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయనిజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని






2 లో..

# ముగిసిన నామినేషన్ల.. ప్రక్రియ

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మూడు విడతల నామినేషన్ల స్వీకరణ ముగిసింది. శుక్రవారం మూడో విడత నామినేషన్ల స్వీకరణతో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. మొదటి విడత ఎన్నికల ప్రచారాన్ని అభ్యర్థులు ప్రారంభించారు. ఈనెల 11న మొదటి విడత పోలింగ్ జరగనుంది. ఈ మేరకు గ్రామాల్లో అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పక్కా వ్యూహాలతో ప్రచార రంగంలోకి దిగారు. రెండవ విడతలో దాఖలు చేసిన నామినేషన్లు నేడు ఉపసంవరణకు తుది గడువు. నేటి సాయంత్రం మూడు గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రకటించి గుర్తులను కేటాయిస్తారు. డిసెంబర్ 14న పోలింగ్ జరుగుతుంది.

- మొదటి విడత ఎన్నికల ప్రచారం ప్రారంభం
- నేడు రెండవ విడత నామినేషన్ల ఉపసంహారణ
- నేడు మూడవ విడత నామినేషన్ల పరిశీలన
- ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో అధికారులు
- నేటి నుండి మొదటి విడత పోస్టల్ బ్యాలెట్

మూడో విడత నామినేషన్ల స్వీకరణ శుక్రవారంతో ముగియడంతో నేడు నామినేషన్లను పరిశీలిస్తారు. డిసెంబర్ 9న నామినేషన్లను ఉపసంహారించుకోవాల్సి ఉంటుంది. అదేరోజు సాయంత్రం మూడు

# నేడు దేవరకొండకు.. సిఎం రాక

నల్గొండ .ప్రతినిధి. ప్రభాతవార్త డిసెంబర్ 5 : ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా, దేవరకొండ మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవరకొండ రాక సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**అన్ని ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

రాష్ట్ర ముఖ్యమంత్రి దేవరకొండ రాక సందర్భంగా దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని శేరిపల్లి రహదారిలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్న





2 లో..



2 లో..

# స్వచ్ఛందంగా ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి హనుమంతరావు సూచించారు. జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరగనున్న ఆలేరు, ఆత్మకూరు, బొమ్మలరామారం, రాజాపేట, తుర్కపల్లి, యాదగిరిగుట్ట మండలాల్లో డిసెంబర్ 11న జరగనున్న ఓటింగ్ సందర్భంగా, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం సంబంధిత మండలాల్లో ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో ఎస్ వి ఈ ఈ పి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఓటర్లలో చైతన్యం కల్పించేలా ర్యాలీలు నిర్వహించగా, స్థానిక కళాకారులు ఓటు హక్కు ప్రాముఖ్యతను

## ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి..)

గంటల తర్వాత అభ్యర్థుల జాబితా ప్రకటించి గుర్తులను కేటాయిస్తారు. డిసెంబర్ 17న పోలింగ్ జరుగుతుంది. ఈ మేరకు అధికారులు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. మొదటి విడతలో 8 మండలాల పరిధిలో 159 గ్రామపంచాయతీలు, 1442 వార్డులకు నామినేషన్లు దాఖలు చేశారు. 159 గ్రామపంచాయతీలలో ఏడు గ్రామ పంచాయతీలు సర్పంచులు ఏకగ్రీవమయ్యాయి. 1442 వార్డుల్లో 193 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ఇక 152 సర్పంచ్ స్థానాలకు 1249 వార్డు సభ్యుల స్థానాలకు ఈనెల 11న పోలింగ్ జరుగుతుంది. నల్లగొండ జిల్లాలో 14 మండలాల పరిధిలోని 318 గ్రామపంచాయతీలు సర్పంచులకు 2,870 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఉపసంహరణ కూడా పూర్తి కావడంతో మొదటి విడత ఎన్నికల ప్రచారం సూర్యాపేట నల్లగొండ జిల్లాల్లో ఊపందుకుంది. రెండవ విడతలో సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది మండలాల పరిధిలో 181 గ్రామపంచాయతీల సర్పంచులకు 1628 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. నేడు ఉపసంహరణ పూర్తికాగానే ఇక ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. నల్లగొండ జిల్లాలోని 10 మండలాల పరిధిలోని 282 గ్రామపంచాయతీల సర్పంచుల స్థానాలకు, 2,418 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. పరిశీలన కూడా పూర్తయింది. నేడు ఉపసంహరణ కాగానే గుర్తులు కేటాయించిన అనంతరం ఎన్నికల ప్రచారాన్ని అభ్యర్థులు ప్రారంభిస్తారు. మూడవ విడతలో సూర్యాపేట జిల్లాలో ఏడు మండలాల పరిధిలోని 146 గ్రామపంచాయతీల సర్పంచులకు 1318 వార్డు సభ్యుల స్థానాలకు శుక్రవారం నామినేషన్ల స్వీకరణ ముగిసింది. అధికారులు రాత్రి వరకు నామినేషన్లను లెక్కించే పనిలో ఉన్నారు. నల్లగొండ జిల్లాలోని 9 మండలాల పరిధిలో 269 గ్రామపంచాయతీల సర్పంచులకు 2,206 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లను స్వీకరించారు. రాత్రి వరకు మూడో విడత నామినేషన్ల లెక్క కొనసాగుతుంది. వివిధ పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. సూర్యాపేట జిల్లాలో మొదటి విడతలో 159 గ్రామపంచాయతీలకు గాను ఏడు గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవమయ్యాయి. 152 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరుగుతుంది. జిల్లాలో మొదటి విడతలో సర్పంచులకు 473 మంది వార్డు సభ్యులకు 2,911 మంది పోటీలో ఉన్నారు. ప్రధాన పార్టీలలో రెబల్స్ బెడద అధికమైంది. బుజ్జగించే పనిలో నాయకులు ఉన్నారు. మొదటి విడతలో రెబల్సుగా రంగంలో ఉన్న వారిని బుజ్జగించి తమ వైపు తిప్పుకుంటున్నారు. కొందరు ఉపసంహరించుకోమని తేల్చి చెప్పడంతో ఇబ్బందిగా మారింది. సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల పరిధిలో అధిక గ్రామాలలో రెబల్స్ బెడద తీవ్రంగా ఉంది. కాగా మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి సూర్యాపేట, నల్లగొండ జిల్లాలోని 22 మండలాలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడం నేటి నుంచి ఈ నెల 9 వరకు అవకాశం ఉంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. రెండో విడతలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును ఈనెల ఏడు నుండి పదవ తేదీ వరకు ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. అదేవిధంగా మూడో విడత జరిగే మండలాలలో డిసెంబర్ 10 నుంచి 15 వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. ఎంపీడీవో కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించి ఏర్పాట్లు చేశారు. అధికారులు గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా బాధ్యతగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ సిబ్బందికి ర్యాండమైజేషన్ ప్రక్రియను ఆయన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి నిర్వహించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ర్యాండమైజేషన్ చేశారు. మొదటి విడత ఎన్నికల నిర్వహణకు 20 శాతం రిజర్వ్ సిబ్బందిని కలుపుకొని ప్రిసైడింగ్ అధికారులు 1683, ఓ పి ఓ లు 2260 మందిని నియమించి ర్యాండమైజేషన్ నిర్వహించామన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని చింతలపాలెం, మేళ్లచెరువు మండలాలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పరిశీలించారు. సిబ్బందికి ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలోని పలు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఒకవైపు ఎస్పీలు మరోవైపు కలెక్టర్లు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలోని ఓటర్ల జాబితాలో తప్పులతడకగా ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఒకే కుటుంబంలోని సభ్యుల ఓట్లు వేరువేరు వార్డుల్లో ఉన్నాయి. అందరి ఓట్లు ఒకే చోట ఉండాలని ఎన్నికల సంఘం సూచించింది. 2019 లో జరిగిన ఎన్నికల్లో ఒక ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యుల ఓట్లు వేరువేరు వార్డుల్లో నమోదయ్యాయి. దీంతో ఓట్లు వేసేందుకు వెళ్లిన కుటుంబ సభ్యులంతా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘము కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే వార్డులో ఉండాలని సూచించింది. క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యంతో ఓట్లు ఒకే వార్డులో ఉండకుండా వేరువేరు వార్డుల్లో ఉన్న విషయము బహిర్గతమైంది. చనిపోయిన వారి పేర్లు కూడా ఓటర్ల జాబితాలోనే ఉన్నట్లు తెలుస్తుంది. ఎన్నికల సంఘం పలుసార్లు సవరణలకు అవకాశం ఇచ్చినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు ఇబ్బందులు తప్పని పరిస్థితి నెలకొంది. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 4338 వార్డులో ఉన్నాయి. 6,94,815 మంది ఓటర్లు ఉన్నారు. తుంగతుర్తి, చిలుకూరు తదితర మండలాలలోని పలు గ్రామాల్లో ఓటర్ల జాబితాలు తప్పులు తడకగా ఉన్నట్లు తేలింది. కొందరి ఓటర్ల పేర్లు డబుల్ ప్రచురితమైనట్లు తెలుస్తుంది. సూర్యాపేట జిల్లాలో 170 సమస్యాత్మక గ్రామాలను గుర్తించారు. సదరు గ్రామాలలో పోలీస్ శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తుంది. సూర్యాపేట జిల్లాలోని ఆత్మకూర్ ఎస్ మండలంలో ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. 30 గ్రామ పంచాయతీలకు 92 మంది అభ్యర్థులు రంగంలో నిలిచారు. తుంగతుర్తి మండలం లో 78 మంది రంగంలో ఉన్నారు. అతి తక్కువగా సూర్యాపేట మండలంలో 178 మంది ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. పలుచోట్ల అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉంది.

## నేడు దేవరకొండకు సిఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

బహిరంగ సభ తోపాటు, హెలిప్యాడ్, తదితర అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి దేవరకొండ మున్సిపల్ పరిధిలో వివిధ వార్డులలో సిసి రోడ్లు, సిసి డ్రైన్లు, పార్కు, జూనియర్ కళాశాల గ్రౌండ్ అభివృద్ధి వంటి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు

## స్వచ్ఛందంగా ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

అర్థమయ్యేలా ప్రజలకు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తులు ఓటర్లను ఏ విధమైన ప్రలోభాలకు గురిచేసినా ఎవ్వరూ తమ ఓటును అమ్ముకోవద్దని,. గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేసే నిజాయితీ గల నాయకులను ఎన్నుకోండి. 'నా ఓటు వేసినా, వేయకపోయినా ఏమవుతుందనే అనే ఆలోచన ఎవ్వరూ చేయకూడదని, ఒక్కో ఓటు గెలుపోటములను నిర్ణయిస్తుందని ఓటర్లకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి. నాగిరెడ్డి , జడ్పీ సీఈఓ శోభారాణి, అదనపు డీఆర్డీఓలు జంగారెడ్డి, సురేష్ వివిధమండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు ఇతర అధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## క్రీడలతో వ్యక్తిత్వ వికాసం

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్రీయ విద్యాలయం లో 15 వ వార్షికోత్సవ స్పోర్ట్స్ మీట్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. క్రీడల ద్వారా సహజసిద్ధంగా విలువలు, జట్టు భావన, పట్టుదల, కృషి సమయపాలన విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే సమగ్ర వికాసం సాధ్యమవుతుందని అన్నారు. ఓటమి, విజయాలను సమానంగా స్వీకరించే సంస్కారాన్ని క్రీడలు నేర్పుతాయని, అందుకే ప్రతి విద్యార్థి కనీసం ఒక క్రీడను అభ్యసించే అలవాటు చేసుకోవాలన్నారు. కేంద్రీయ విద్యాలయ పాఠశాలలో చదువుకోవడం చాలా అదృష్టమని, బాగా చదువుకొని అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలవాలని కోరారు. అంతకుముందు మార్చ్ ఫాస్ట్, రన్నింగ్, వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ జి. శ్రీనివాసులు, యువజన క్రీడల అధికారి అక్బర్ అలీ, పిఈటీ ఉత్కర్ష తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో అధికోత్పత్తి సాధించాలి

### మణుగూరు ఏరియా లో పర్యటించిన డైరెక్టర్ (పీ పీ) కొప్పుల వెంకటేశ్వర్లు



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్05:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ (పీపి) కొప్పుల వెంకటేశ్వర్లు శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో అయన మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలిసి కేసిహెచ్ లో బెల్ట్ లోడింగ్ సిస్టమ్ ప్రక్రియను, అలాగే పీకే ఓసీ2, పీకే ఓసీ4, మణుగూరు ఓసిలను సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా పరిశీలించారు. తొ లుత మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ

సింగరేణి మొత్తంలో అధికోత్పత్తి సాధనలో అగ్ర భాగంగా నిలిచిన మణుగూరు ఏరియా 202526 సంవత్సరపు ఏరియా నిర్దేశిత వార్షిక లక్ష్యమైన 115 లక్షల టన్నుల టార్గెట్ ను చేరుకొనుటకు అధికారులు, కార్మికులు, సూపర్ వైజర్లు సమిష్టి కృషితో అధికోత్పత్తికి పాటు పడాలి అన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా చేయాలని 2025 26 సంవత్సరపు వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 76 మిలియన్ టన్నుల ఉత్పత్తికి కృషి చేయాలన్నారు.

మణుగూరు ఏరియా నుండి ఏటా పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటానికి శ్రామిక శక్తితో పాటు యాంత్రిక శక్తి కూడా ఎంతో అవసరం కాబట్టి ఏరియా నుండి అధికోత్పత్తికి అవసరమైన అన్నీ రకాల వనరులను యాజమాన్యం వెనువెంటనే ఆమోదం తెలుపుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జీఎం(సర్వే) ఎన్. రాఘవేంద్ర రావు , ఎస్ వో టూ జిఎం బి. శ్రీనివాస చారి , ప్రాజెక్ట్ అధికారి పీకేఓసి ఎం. శ్రీరమేష్, డిజిఎం (కేసిహెచ్ పి) ఆర్ ఎస్ గౌడే , ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసి వీరభద్ర రావు, మేనేజర్ పీకేఓసి2 సురేశ్ కుమార్, మేనేజర్ ఓసీ4 శ్రీ రమణ రెడ్డి , మేనేజర్ మణుగూరు ఓసి బైరెడ్డి వెంకటేశ్వర్లు , ఏరియా సర్వే అధికారి ఎల్. దయాకర్ , ఏరియా సెక్యూరిటీ అధికారి శ్రీ కె. శ్రీనివాస్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని, చెక్ పోస్టును సందర్శించిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి ప్రకారం జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. రేగళ్ల గ్రామంలోని పంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని శుక్రవారం ఎస్పీ సందర్శించారు. అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులను నామినేషన్ ప్రక్రియ సరళిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపడుతున్న స్టాటిక్ సర్వేలేయన్స్ చెక్పోస్టును సందర్శించారు. అక్కడ వాహన తనిఖీల వివరాల రిజిస్టర్ ను ఎస్పీ తనిఖీ చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా నగదు, మద్యం, మరే ఇతర వస్తువులను అక్రమ రవాణాకు ప్రయత్నించే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, అట్టి వాహనాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని చెక్పోస్టుల వద్ద నిత్యం వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, లక్ష్మిదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సుతో అనేక విప్లవాలు



**నల్గొండ టౌన్ డిసెంబర్ 05, ప్రభాతవార్త:** కృత్రిమ మేధస్సుతో రానున్న రోజుల్లో అనేక విప్లవాలు సృష్టించవచ్చని చెన్నై, ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాథమేటికల్ సైన్సెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రకాష్ సాయి వాసన్ అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో భౌతిక శాస్త్రం మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో" కృత్రిమ మేధస్సు (ఏఐ) మరియు మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) యొక్క శక్తి ఆవిష్కరణ భవిష్యత్ తరాల విప్లవాలు" అనే అంశం పైన జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సాయి ప్రకాష్ వాసన్ కీలకోపాన్యాసం చేస్తూ నేటి వేగవంతమైన ప్రపంచంలో, కృత్రిమ మేధస్సు మరియు మెషిన్ లెర్నింగ్ సాంకేతికతలు కేవలం పరిశోధనాంశాలుగా మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు కొత్త అవకాశాల తలుపులు తెరుస్తున్న విప్లవాలుగా మారుతున్నాయని అన్నారు. ఈ అత్యాధునిక సాంకేతికతల పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయడం ద్వారా, మనం విద్య, వైద్యం, పరిశ్రమలు, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాలలో అపూర్వమైన, సుస్థిరమైన పురోగతిని సాధించవచ్చునని తెలిపారు. ఏఐ మరియు ఎంఎల్ కేవలం ఆటోమేషన్ కోసమే కాకుండా, సంక్లిష్టమైన ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను కనుగొనడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కంప్యూటర్ ప్రొఫెసర్లు రెడమళ్ళ రేఖ, డా. సుధారాణి, డా. ఎం. జయంతి, డా. డి. సంధ్యా రాణి, డా. కె. హరీష్ మాట్లాడుతూ.. ఏఐ సహాయంతో ప్రతి విద్యార్థి యొక్క అభ్యాస వేగానికి మరియు అవసరాలకు అనుగుణంగా విద్యా విధానాలను రూపొందించవచ్చునని పేర్కొన్నారు. ఎంఎల్ అల్గారిథమ్‌లు భారీ మొత్తంలో ఉన్న వైద్య డేటాను విశ్లేషించి, వ్యాధులను ముందుగానే గుర్తించడంలో వైద్యులకు సహాయపడతాయని అన్నారు. వాతావరణ మార్పులను అంచనా వేయడం, శక్తి వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడం మరియు వ్యవసాయంలో పంట దిగుబడిని పెంచడం ద్వారా పర్యావరణ సంరక్షణకు ఇవి దోహదపడతాయని అన్నారు. భవిష్యత్ తరాల సంసిద్ధత ఈ సాంకేతిక విప్లవంలో భారతదేశం నాయకత్వం వహించాలంటే, భవిష్యత్ తరాలకు అవసరమైన నైపుణ్యాలను అందించడం అత్యంత కీలకమని అన్నారు. పాఠశాల మరియు కళాశాల స్థాయిలో కోడింగ్, డేటా సైన్స్ మరియు ఏఐ యొక్క నైతిక వినియోగంపై అవగాహనను పెంచే విద్యా విధానాలను అమలు చేయాలని సూచించారు. నూతన ఆవిష్క రణలను ప్రోత్సహించడానికి మరియు ప్రపంచ స్థాయి ఏఐ పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వాలు, విద్యా సంస్థలు మరియు పరిశ్రమలు సంయుక్తంగా పెట్టుబడి పెట్టాలని కోరారు. ఏఐ ఎంఎల్ సాంకేతికతల సామర్థ్యాన్ని పూర్తిగా ఆవిష్కరించడం అనేది నేటి తరం బాధ్యత అని ఈ శక్తిని సరిగ్గా ఉపయోగించుకోవడం ద్వారా, మనం అందరికీ మెరుగైన, మరింత సమానమైన మరియు సుస్థిరమైన ప్రపంచాన్ని నిర్మించగలమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, సదస్సు కన్వీనర్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, కో కన్వీనర్ ఎస్వీ వెంకట రమణ, వైస్ ప్రిన్సిపాల్స్ డా రవి కుమార్, డా. అంతటి శ్రీనివాస్, అధ్యాపకులు డా. మునిస్వామి, నాగరాజు, వెంకట రెడ్డి, అనిల్ కుమార్, కిరణ్, నగేష్, రమ, సంధ్యారాణి, తులసి, పుష్ప రాణి, పద్మావతి, శశికళ, గోపి, మధుకర్, కనకయ్య, వెంకటేశం, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.




## గుండ్రాంపల్లి సర్పంచ్.. వరుసగా మూడోసారి మహిళలకే



**చిట్యాల రూరల్, డిసెంబర్ 05, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం వరుసగా మూడోసారి మహిళలకు రిజర్వ్ అయింది. 2013లో బీసీ మహిళ రిజర్వేషన్ కాగా, 2019లో ఎస్సీ మహిళ అయింది. ప్రస్తుత ఎన్నికల్లో సర్పంచ్ స్థానం జనరల్ మహిళకు కేటాయించారు. ఇలా వరుసగా మూడోసారి మహిళా రిజర్వేషన్ రావడంతో సర్పంచ్ గా పోటీ చేద్దామనుకుంటున్న పురుషులకు నిరాశే మిగులుతోంది. ప్రస్తుతం మూడు ప్రధాన పార్టీల నుంపై మహిళా అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాంగ్రెస్ మద్దతుతో బండ గిరిజ, బీఆర్ఎస్ బలపరిచిన బత్తుల లక్ష్మీప్రసన్న, బీజేపీ తరుపున బోడిగె మహేశ్వరి పోటీలో ఉన్నారు.

## అనాథ శవాలకు దహన సంస్కారాలు చేయించి మానవత్వాన్ని చాటుకున్న భరత్



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 05**

నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో స్థానిక బస్టాండ్ వద్ద, దేవాలయాల వద్ద ఎంతోమంది అనాథలు భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరు ఎక్కడి వారు, ఎక్కడ ఉంటారో, వారి కుటుంబ సభ్యుల వివరాలు ఏమిటో కూడా ఎవరికి తెలియదు. అలా జీవనం సాగిస్తున్న వారిలో స్థానిక బస్టాండ్ లో ప్రయాణికుల వద్ద భిక్షాటన చేస్తూ జీవనం గడుపుతున్నాడు బబ్లు అనే మహమ్మదీయుడు. శుక్రవారం ఉదయం బబ్లు మృతి చెంది పడి ఉండడం స్థానికులు గమనించి అధికారులకు సమాచారాన్ని అందించారు. అదేవిధంగా స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయం, తదితర దేవాలయాల ముందు, బస్టాండ్ ముందు భిక్షాటన చేసుకునే ఒక వృద్ధురాలు కూడా శుక్రవారం ఉదయం మృతి చెంది ఉండడం గమనించిన స్థానికులు అధికారులకు సమాచారం అందజేశారు. కుటుంబ వివరాలు తెలియని వీరిని అనాథ శవాలుగా గుర్తించి వారి దహన సంస్కారాలకు ఏర్పాట్లు చేయడానికి సహాయ సహకారాలు అందించి, ఆర్థిక అవసరాలను కూడా సమకూర్చి తన మానవత్వాన్ని చాటుకున్నారు నార్కెట్పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు జేరిపోతుల భరత్. బబ్లు మృతదేహానికి పట్టణ కేంద్రంలోని మహమ్మదీయులు వారి ఆచారం ప్రకారం దహన సంస్కారాలు నిర్వహించగా అందుకు సహకరించిన భరత్ బబ్లు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మరోవైపు వృద్ధురాలు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె దహన సంస్కారాలకు అవసరమైన సహకార అంద చేశారు. మానవతా దృక్పథంతో అనాథ శవాల దహన సంస్కారాలకు సహాయ సహకారాలు అందించిన భరత్ ను ప్రతి ఒక్కరు తన దానగుణం పట్ల అభినందించారు. ఎవరికి, ఎక్కడ, ఎటువంటి సహాయం అవసరం ఉన్న తానున్నానంటూ ముందుకు వస్తాడని పలువురు మెచ్చుకున్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలపై ప్రజలకు అవగాహన సదస్సు

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



**నల్లగొండ,కనగల్ .ప్రభాతవార్త. డిసెంబర్ 5** రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని, పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ముందస్తు భద్రత చర్యలలో భాగంగా కనగల్ గ్రామంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై గ్రామ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, యువతకు ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ. ఎన్నికల ప్రచార సమయంలో ఇతరుల మనోభావాలు దెబ్బతీయకుండా వారి స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రచారం నిర్వహించుకోవాలని అన్నారు. ముఖ్యంగా యువత గొడవలలో పాల్గొని ఒక్క సారి కేసులు నమోదైతే వారు భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు అనర్హులవుతారని అలాగే ఇతర దేశాలకు కూడా వెళ్లలేరని తెలిపారు. కాబట్టి ఎటువంటి గొడవలలో పాల్గొన కుండా గ్రామంలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించు కొనుటకు సహకరించాలని అన్నారు. ఇప్పటికే జిల్లాలో గత ఎన్నికలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిని బైండోవర్ చేయడం జరిగిందని వారి పై కదలికలపై నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు. ఎవ్వరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకుని దాడులకు గొడవలకు పాల్పడడం చేయకూడదు అన్నారు. ఎన్నికల సమయంలో అల్లర్లు, హింసాత్మక చర్యలు, ప్రతిష్టాభంగ ప్రచారాలు చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేస్తూ, ప్రచారాలు సమయంలో, పోలింగ్ ను ముందురోజు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేలా సహకరించాలని అన్నారు. ఎలాంటి చట్ట వ్యతిరేకమైన ఎన్నికల ఉల్లాంఘన చర్యలు జరిగిన వెంటనే డయాల్ 100, స్థానిక పోలీస్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో చండూరు సిఐ ఆదిరెడ్డి, కనగల్ ఎస్సై రాజిరెడ్డి, గ్రామ ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచి వార్డు సభ్యుల ఏకగ్రీవం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 05** ఎన్నికల కమిషన్ సూచనల మేరకు అధిక వ్యయ ప్రయాసలు చేయకుండా ఏకగ్రీవంగా సర్పంచి మరియు వార్డు సభ్యులను ఎన్నుకున్న గ్రామపంచాయతీలకు ఆర్థిక ప్రోత్సాహం కూడా లభిస్తుందని తెలుసుకున్న ఆ గ్రామ ప్రజలు తమ గ్రామ అభివృద్ధి కొరకు స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామపంచాయతీ ఎన్నికలలో ఏకగ్రీవంగా తమ సర్పంచిని ఎన్నుకోవడంతో అక్కడ అందరిలో హర్షం వ్యక్తం అయింది. స్థానిక ఎంపీడీవో ఉమేష్ తెలిపిన వివరాల ప్రకారం నార్కట్పల్లి మండలంలోని దాసరిగుడం, షేర్ బాయ్ గూడెం, గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచి మరియు వార్డు సభ్యులు, ఉపసర్పంచి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఆయా గ్రామాల్లోఎన్నికల ప్రక్రియ ముగిసిందని ప్రకటించారు. గ్రామాల అభివృద్ధికి నిధులు సమకూరుతాయి అన్న విషయం తెలుసుకున్న గ్రామ ప్రజల్లో సంబరం వాతావరణం ఏర్పడింది. నాయకులు ప్రలోభాలకు తావు లేకుండా కేవలం గ్రామాభివృద్ధి లక్ష్యంగా ఏకగ్రీవం చేయడం పట్ల అధికారులు కూడా సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు ప్రమాణ పత్రాలను అందజేయడంతో పాటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాములును అభినందించారు.





## అమ్మనబోలులో అట్టహాసంగా బిఆర్ఎస్ నామినేషన్లు

**మోటకొండూర్, డిసెంబర్ 05, ప్రభాతవార్త:** మండలంలోని అమ్మనబోలు ఎన్నికల క్లస్టర్ లో, ఆబిద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, నాయిని అమరావతి రాంచంద్రా రెడ్డి, అమ్మనబోలు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మామిడాల నర్సమ్మ మల్లయ్యలు డప్పు చప్పులతో, మహిళల కోళాటాల నడుమ అత్యంత అట్టహాసంగా బారీ ర్యాలీ తీస్తూ వెళ్ళి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీస క్రిష్ణంరాజు, నాయిని రామచంద్రారెడ్డీ కోల క్రిష్ణ, బీస భిక్షపతి, కోల బాలరాజు, యెగమాటి వెంకట్ రెడ్డి, సంగు రాంరెడ్డి , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల, ఉపాధ్యాయుల సంతాపం

**నడిగూడెం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

:విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు అట్టూరి సత్యనారాయణ రెడ్డి సంతాప సభ శుక్రవారం స్వగ్రామం కోడిపుంజుల గూడెం లో జరిగింది. పూర్వ విద్యార్థులు తమ గురువు సేవలను గుర్తు చేసుకుని, నివాళులర్పించారు. ఆయన శిష్యులైన కేఆర్ కళాశాల తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి యల్ బాలాజీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి అంజయ్య, రిటైర్డ్ లెక్చరర్ జి చిన్న సోమయ్య, చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ ఏ కరుణాకర్ రెడ్డి,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గజ్జి జగన్మోహన్రావు, మండవ వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ ఏనుగుల వీరాంజనేయులు, నడిగూడెం మండలం సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు గురు లింగం, పందిరి వెంకటరెడ్డి, మన్నెం నిరంజన్ రెడ్డి,



ఎం నరసింహారావు, ఉపాధ్యాయులు యలగొండ శ్రీనివాస్, కిషోర్,రిటైర్డ్ విఆర్ఓ డి సిరిపురం గ్రామ నాయకులు వెంపటి రామారావు,కాసాని వెంకటేశ్వర్లు, పసుపులేటి జనార్ధన్, వట్టికూటి చలపతి, కస్తూరి లక్ష్మయ్య, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో విలువైన సేవలను అందించారని ఆయన ఆశయాలు ఆదర్శం కావాలన్నారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దటంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.

## జాన్ పహాడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కెళవాత్ కవిత కిరణ్ నామినేషన్

**పాలకవీడు,నవంబర్,5, ప్రభాతవార్త**



పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కేళావత్ కవిత కిరణ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యన్ వి సుబ్బారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర

**నడిగూడెం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

:సిపిఎం నాయకులు , తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు మల్లు వెంకట నరసింహారెడ్డి వర్ధంతిని మండలంలోని బృందావనపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారని ఆయన ఆశయాలను సాధించాలన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు.మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, శాఖ కార్యదర్శి ముసుకు వీరస్వామి ,జమ్మి ఎల్లయ్య, నోసిన అంజి ,ఖమ్మం పాటి



నాగరాజు, బొడ్డు నగేష్ ,ఖమ్మంపాటి వెంకన్న, పార్టీ సభ్యులు మహిళా సంఘ సభ్యులు మామిడి జయమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొని విప్లవ జోహార్లు అర్పించినారు.

## డిసిసి అధ్యక్షుడు కైలాష్ నేతకు సన్మానం



**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 5, ప్రభాత వార్త :**

నల్లగొండ జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) అధ్యక్షుడిగా నియమించబడిన పద్మశాలి సంఘం, ఉస్మానియా యూనివర్సిటీ జే ఏసీ యువనాయకుడు,పున్నా కైలాస్ నేత ను హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పలువురు పద్మశాలి సంఘం నాయకులు శుక్రవారం నల్లగొండలోని ఆయన నివాసంలో కలిసి పూలమాలలు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మం లో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి గంజి శివ, కోశా ధికారి నామని చంద్రశేఖర్, ఉపా ధ్యక్షులు దీకొండ వెంకటేశ్వర్లు, నాయకులు గుర్రం శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించిన సిపిఎం

**నడిగూడెం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

:మండల కేంద్రమైన నడిగూడెంలో శుక్రవారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. సిపిఎం నాయకులు కూడా హాజరయ్యారు. నడిగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు సిపిఎం నాయకులు ప్రకటించారు. సిపిఎం నాయకులు అనంతుల కృష్ణయ్య, బీరవల్లి సీతారాం రెడ్డి, సుధాకర్ రెడ్డి, లతీఫ్ బాబు తదితరులు పాల్గొని కాంగ్రెస్కు మద్దతు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, సీనియర్ నాయకులు పందిరి వెంకటరెడ్డి మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అంతా ఐక్యంగా కృషి చేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో నాయకులు ఏపూరి సుధీర్, గుండు శ్రీనివాస్, విజయ రామారావు, పల్లపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నారు మడికి గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి మందు పిచికారి



**మునగాల, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

:పచ్చని నారు మడికి గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి మందు పిచికారి చేసిన సంఘటన మండల పరిధిలోని నేలమర్రి లో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన బట్టుపల్లి సీతారాములు 15 ఎకరాల నారుమడి నారు ఎతకు వచ్చే సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి మందు పిచికారి చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. పొలం దుక్కి దున్ని నాటు వేసేందుకు సిద్ధం చేసుకున్న నేపథ్యంలో ఈ సంఘటన జరిగిందన్నారు. నారుమడి నష్టపరిచిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. తనకు న్యాయం చేయాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

## మీసేవ కేంద్రంపై మీసేవ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

**కోదాడ, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**



పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద గల మీసేవ తహసిల్దార్ కార్యాలయం వద్ద గలకేంద్రాన్ని బుధవారం ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ (మీసేవ) కమిషనర్ టి. రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సేవల నిర్వహణ, రుసుముల వసూళ్లు, టోకెన్ విధానం, డిజిటల్ రికార్డులు తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.తనిఖీలో భాగంగా కమిషనర్ కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న సేవలను వివరంగా ఆరా తీశారు. రిజిస్టర్ పరిశీలన, లాగిన్ రిపోర్టులు, పని వేళల్లో పారదర్శకత, వేగవంతమైన సేవలపై ఆయన సిబ్బందిని ప్రశ్నించారు.సర్వీస్‌లను సమయానికి అందిస్తున్న తీరు, ప్రజలతో స్టాఫ్ ప్రవర్తన, పని తీరు చూసి కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. నియమనిబంధనలు పాటిస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందిస్తున్న మీసేవ కేంద్రాలు రాష్ట్రానికి ఆదర్శం. ఇక్కడి టీమ్ పనితీరును అభినందించాలన్నారు.కమిషనర్ తనిఖీ చేస్తున్న సమయంలో ప్రజలు కూడా పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను వివరించారు. కొద్ది నిమిషాలు వారితో మాట్లాడి, అవసరమైన దిశలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.కోదాడలో మీసేవ సేవలు మరింత మెరుగుపడతాయన్న నమ్మకంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట కోదాడ ఆర్డిఓ సిహెచ్. సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, ఈడియం గఫూర్ అహ్మద్, డిస్టిక్ మేనేజర్ సైదా నాయక్, మీసేవ నిర్వాహకుడు కొదుమూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మఠంపల్లి నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్

**మఠంపల్లి డిసెంబర్ 05 ప్రభాతవార్త.**

మఠంపల్లి క్లస్టర్లో మఠంపల్లి, గుండ్లపల్లి, రఘునాథపాలెం, చౌటపల్లి, బక్క మంతుల గూడెం గ్రామాలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ శుక్రవారం పరిశీలించారు. సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ కేంద్రం వద్ద క్యూలైన్లలో ఉన్న ప్రతి ఒక్కరికి టోకెన్సు జారీ చేసి నామినేషన్లు స్వీకరించాలని అధికారులు ఆదేశించారు అభ్యర్థులందరూ అధికారులకు సిబ్బందికి సహకరించాలని కోరారు నామినేషన్లు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నామినేషన్ ప్రక్రియ కొనసాగాలన్నారు క్యూలైన్లలో ఎక్కువ మంది ఉంటే మరో కౌంటర్ ఏర్పాటు చేసి నామినేషన్లు స్వీకరించాలని అధికారులు ఆదేశించారు అప్పటివరకు అభ్యర్థులు ఇబ్బంది పడకుండా కూర్చునేందుకు కుర్చీలు త్రాగునీరు లాంటి మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు తెలిపారు.



కలెక్టర్ వెంట ఆర్డిఓ శ్రీనివాసులు తాసిల్దార్ మంగ ఎంపీడీవో జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## మసీద్ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

**హాలియా ప్రభాతవార్త డిసెంబర్ 5**

హాలియా పట్టణంలోని మస్జీద్ మస్జీదే మనవరా పునర్నిర్మాణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం హాలియాలో నూతన మసీద్ పునర్నిర్మాణానికి ముస్లిం మత పెద్దలు జమీయత్ ఉలమాయే హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు హజరత్ మోలానా ఏసానుద్దీన్, మాజీ సిఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర జమీయతే హింద్ అధ్యక్షునిగా ఎన్నికై మొదటిసారి హాలియా పట్టణ కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఏసనుద్దీన్ ను హాలియా ముస్లిం సోదరులు అలీనగర్ నుండి హాలియా వరకు భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఏసనుద్దిన్ కు పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు చెప్పారు. ఈకార్యక్రమంలో మోలానా అక్బర్ ఖాన్, సీనియర్



కమిటీ అధ్యక్షులు షర్ఫుద్దీన్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మజహర్ మొహియుద్దీన్, మజీద్ కమిటీ అధ్యక్షులు అజీముద్దీన్ మహిబలి, ఈద్గా కమిటీ అధ్యక్షులు బాబుద్దీన్, అన్వరుద్దీన్ ,నసీరుద్దీన్, మోలానా పిరానతుల్లా, మోలానా హమీద్, హాఫిజ్ ఖదీర్, హాఫిజ్ వహీద్ ,ఫక్రుద్దీన్, ఫసియుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లిలో కాంగ్రెస్ జోరు

**విద్యాసాగర్ ప్రచారం ప్రారంభం**

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 05 (ప్రభాత వార్త)**



:అర్వపల్లి గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి చిల్లంచర్ల విద్యాసాగర్ (విజ్జన్న) ఎన్నికల ప్రచారాన్ని ఈరోజు భక్తి పూర్వకంగా ప్రారంభించారు. గ్రామంలోని లక్ష్మీ ్ర నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, అనంతరం వార్డ్ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ,"అర్వపల్లిలో అభివృద్ధి, పారదర్శక పరిపాలన, ప్రతి కుటుంబానికి అవసరమైన ప్రాథమిక వసతులు కల్పించడమే మా లక్ష ్యం. ప్రజా సేవకుడిగా అందుబాటులో ఉండి, గ్రామ అభివృద్ధి దిశగా కృషి చేస్తాను" అని ప్రజలను ఉద్దేశించి చెప్పారు. ప్రచారంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భైరబోయిన సైదులు, మాజీ ఎంపీటీసీ కనుకు శ్రీను, మాజీ సర్పంచ్ భైరబోయిన రామలింగయ్య, మహారాజ్, అలవాల వెంకటస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రాంబాబు, యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయిని మనోహర్, అలాగే వార్డ్ సభ్యులు సాయిని వీరాస్వామి, మామిడి శ్రీను, లింగంపల్లి సైదులు, మామిడి మల్లేశ్, ఎన్. కార్తీక్, సంపత్, ఏ. అంజయ్య తదితరులు పాల్గొని విద్యాసాగర్‌కు తమ మద్దతు ప్రకటించారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ప్రచారం ఉత్సాహంగా సాగింది. అర్వపల్లిలో ఎన్నికల ప్రచారం వేడెక్కినట్లుగా కనిపిస్తోంది.

## మల్లు వెంకట్ నరసింహారెడ్డి ఆదర్శలతో యువత ముందుకు సాగాలి

**తుంగతుర్తి. డిసెంబర్ (ప్రభాత వార్త)**

సాయుధ రైతాంగ పోరాట యోధుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత మల్లు వెంకట నరసింహారెడ్డి ఆదర్శంతో నేటి యువత ముందుకు సాగాలని సిపిఎం పార్టీ రాష్ట్ర సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు . శుక్రవారం మల్లు వెంకట్ నరసింహారెడ్డి 21 వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పోరాడిన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అని అన్నారు. ఆనాడు నైజాం పరిపాలనకు వ్యతిరేకంగా యువతను క్రమశిక్షణతో ఒక ఉన్నతమైన జ్ఞానాన్ని అందించి చైతన్యపరిచి ఉద్యమంలో భాగస్వాములను చేసి బూర్జువా భూస్వామశక్తులకు ఎదురుగా నిలబడి పోరాటంలో ముందు నడిచిన మహనీయుడని అన్నారు . ఉమ్మడి నల్లగొండ జిల్లా పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశయాల కోసం కడదాకా కమ్యూనిస్టు ఉద్యమాన్ని అంటిపెట్టుకొని ఒక క్రమశిక్షణ కలిగిన సిపిఎం నాయకులుగా ఎంతో మందికి ఆయన ఆదర్శపరుడిగా నిలిచాడని



అన్నారు. వి ఎన్ ఆశయాలు అమలైనప్పుడే ఈ ప్రాంత ప్రజలు సమాజంలో సమానతతో సామాజిక ఆర్థిక రాజకీయాలలో స్వాలంబన సాధిస్తారని ఆయన బాటలో ప్రతి ఒక్కరు నిలబడి ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ,మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ ,మండల కమిటీ సభ్యులు గడ్డం ఎల్లయ్య ,ఉప్పుల సోమయ్య, విష్ణుమూర్తి ,మడి పెద్ది యాదగిరి, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పోతు భాస్కర్ జన్మదిన వేడుకలు



**సూర్యాపేట టౌన్ డిసెంబర్ 05, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ జన్మదిన వేడుకలను మాజీ మున్సిపల్ కౌన్సిలర్, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బైరు శైలేందేర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకలలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎపిసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 యేళ్ళుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రివర్యులు దివంగత నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి అనుచరుడిగా ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ నమ్మకానికి, విశ్వాసానికి మారుపేరని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కేక్ కట్ చేయడంతో పాటు భాస్కర్ నివాసంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి పోతు బాస్కర్ నేను ఒకే మనస్తత్వంతో ముందుకు పోతున్నామన్నారు. దామన్న నాయకత్వంలో నాటి నుంచి నేటి వరకు రక్తం పంచుకొని పుట్టకున్న రక్తమిచ్చే సోదరులెక్క దామన్నతో తుది శ్వాస వరకు దామన్న నాయకత్వంలో కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలకు అండగా ఉంటూ ఏ పదవి ఆశించకుండా దామన్న శ్రేయస్సు కోసం పని చేశామన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో మార్కెట్ చైర్మన్లను వేయాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్కు కమిటి జాబితాను పంపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు కోరగా తామంతా ఆలోచన చేశామన్నారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి నీ అబినందిస్తానికి మేమంతా వెళ్ళగా ప్రోటోకాల్ ఉండాలంటే ఎమ్మెల్యే లేదు కాబట్టి తనను మార్కెట్ చైర్మన్ గా ఛేయాలని దామన్న సూచించినట్లు తెలిపారు. దామన్నతోనే ఉంటామని చెప్పి మేమంతా దామన్న నాయకత్వంలో ఒక టీంగా ఉండి తనకు మార్కెట్ చైర్మన్గా అవకాశం అందించినట్లు గుర్తు చేశారు. 40 సంవత్సరాలుగా ఎలా కలసి కట్టుగా పని చేసుకుంటూ వస్తున్నామో అలాగే కాంగ్రెస్ నాయకులకు అండగా ఉంటూ దామన్న బౌతికంగా లేకున్నా ఆయన అందించిన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సూర్యాపేట పట్టణ అధ్యక్షులు ఎండి రమ్జ ఎండి అంజాద్ అలీద్ అలీ, కక్కిరేణి శ్రీనివాస్, వీరన్న నాయక్, పోలెబోయిన నరసయ్య, కుమార్ కుంట్ల వేణు, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, తంగెళ్ల కర్ణాకర్, సాయి నేత, బొజ్జ సంజయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ముగిసిన నామినేషన్ల గడువు

## భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు

**గుర్రంపోడు, ప్రభాత వార్త, డిసెంబర్ 5:**



గుర్రంపోడు మండలంలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు శుక్రవారంతో ముగిసింది. చివరి రోజైన నేడు మండలంలో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. ఆయా పార్టీలు బలపరిచిన అభ్యర్థులు ర్యాలీగా కేంద్రాలకు చేరుకున్నారు. పిట్టలగూడెం సర్పంచ్‌గా కాంగ్రెస్ బలపరిచిన సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి, గుర్రంపోడు సర్పంచ్‌గా కుప్ప అమరేందర్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. బిఆర్ ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల రాష్ట్ర స్థాయి కోకో పోటీలకు ఎంపిక

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 5**



రాష్ట్రస్థాయి పోటీలకు బిసి గురుకుల విద్యాలయ విద్యార్థులు ఎంపిక. నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి కో కో పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపల్ రవికుమార్ తెలిపారు ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 6.7 తేదీలలో సికింద్రాబాద్లోని వెస్లీ బాయ్స్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 కో కో పోటీలకు తమ పాఠశాల చెందిన ఇంటర్ కు చెందిన అనిల్ అఖిల్ పదవ తరగతి కి చెందిన బన్నీ నరేందర్ జిల్లా తరఫున పాల్గొను జట్టులో పాల్గొంటున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి అరుణ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనాధపురం సర్పంచ్ గా మల్ రెడ్డి సీతమ్మ వెంగల్ రెడ్డి ఏకగ్రీవం

**హాలియా ప్రభాతవార్త డిసెంబర్ 5**



అనుముల మండలం శ్రీనాధపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా మాల్ రెడ్డి సీతమ్మ వెంగల్ రెడ్డి ని గ్రామ అభివృద్ధి కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచి అభ్యర్థులుగా కాంగ్రెస్ నుండి మలిగిరెడ్డి సీతమ్మ వెంగల్ రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా చిలిగిరెడ్డి అనంతలక్షి ్మ లు నామినేషన్లు దాఖలు చేశారు. కాగా గ్రామ అభివృద్ధిపై గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మల్ రెడ్డి సీతమ్మ వెంగల్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని అంగీకరించడంతో గ్రామ కమిటీ సభ్యుల నిర్ణయం మేరకు టిఆర్ఎస్ అభ్యర్థి చిలిగిరెడ్డి అనంతలక్షి ్మ తమ నామినేషన్ను ఉప సవరించుకున్నట్లు పేర్కొన్నారు. దీంతో మల్రెడ్డి సీతమ్మ వెంగల్ రెడ్డి సర్పంచ్ గా లాంఛనంగా ఎన్నిక కానున్నారు

## తిరుపతి పద్మశాలి అన్న సత్రం ధర్మకర్త భోగ లక్ష్మీనారాయణ కు సన్మానం

రాజాపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త :



రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి శిష్యులు రఘునాథపురం వికాస తరంగిణి అధ్యక్షులు, రఘు నాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త భోగ లక్ష్మీ నారాయణకు, తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతి అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలియ అన్న సత్రం ధర్మకర్తగా భోగా లక్ష్మీనారాయణ ఎన్నికైన సందర్భంగా శుక్రవారం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో చేనేత శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతకింది రామదాసు, వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు బొద్దుల వెంకటేశం, వల్లకాటి బాబురావు సామల భాస్కర్ ఉప్పల రమేష్, చింతపండు శ్రీధర్ రావు, కటకం శ్రీను, పాశికంటి వెంకటేశం, కటకం సంతోష్, చేన్న బాల సిద్ధులున్నారు.

## ఓటర్ అవగాహన ర్యాలీలో పాల్గొన్న అదనపు కలెక్టర్

రాజాపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త :




రాజపేట మండల కేంద్రంలో శుక్రవారం ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించగా, అదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొని మాట్లాడారు. పొద్దున మండల సమాఖ్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా ప్లకార్డులు ధరించిన విద్యార్థులు నినాదాలు చేశారు. ఓటు హక్కు ప్రాముఖ్యత గూర్చి వివరించారు. సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. తహసిల్దార్ ఇందిరాకర్ అనిత, ఎంపీడీవో నాగవేణి, ఎంఈఓ చందా రమేష్, డిఆర్డిఏ డి పి ఎం ప్రభాకర్, ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు, మండల సమాఖ్య అధ్యక్షురాలు మేకలత, ఏపిఎం బొమ్మ మురారి, సీసీలు వెంకటేష్, గౌరీ శంకర్ వీఆర్వోలు వీఆర్ఏలు మహిళా సంఘ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పుట్టగూడెంలో విచిత్ర పంచాయతీ

### ఉప సర్పంచ్ ఎన్నిక కోసం వార్డు సభ్యుల కై ఎదురుచూపులు...

**రాజాపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**



రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామపంచాయతీలో విచిత్ర పంచాయతీ నెలకొంది. సర్పంచి పదవి ఏకగ్రీవం కాగా రాంజీ నాయక్ సర్పంచ్ గా ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాగా మొత్తం ఎనిమిది వార్డులు ఉండగా, 7 వార్డులు ఏకగ్రీవం కాగా, ఎనిమిదవ వార్డు సభ్యులుగా పోటీలో ఉన్న ఇద్దరు అభ్యర్థులు హీరాలాల్, సీతా రాములు ఇద్దరూ తమ నామినేషన్ ను ఈ నెల మూడవ తేదీన ఉపసంహ రించుకున్నారు. దీంతో ఎనిమిదవ వార్డు లో ఎవరు లేకపోవడంతో కాళీ ఏర్పడింది. ఇట్టి విషయాన్ని స్టేజి వన్ అధికారిని విజయలక్ష్మి, కుర్రారం పరమేష్ లు విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఎనిమిదవ వార్డును పక్కకు పెట్టి, మిగిలిన ఏడుగురు వార్డు సభ్యులతో ఉపసర్పంచ్ ఎన్నిక కోసం శుక్రవారం సాయంత్రం వరకు ఎన్నికల అధికారులు గ్రామపంచాయతీ వద్ద వేచి చూశారు. అంతకు ముందు రోజు కూడా వేచి చూడడంతో పాటు, సభ్యులందరికీ నోటీసులు కూడా జారీచేసి ఎన్నికకు హాజరుకావాలని కోరారు. అయినప్పటికీ శుక్రవారం రెండో రోజు కూడా పార్టీ సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో, విషయాలను వివరిస్తూ అదనపు కలెక్టర్కు సమాచారాన్ని అందజేశారు. దీంతో పుట్టగూడెం ఉపసర్పంచ్ ఎన్నిక జరగలేదు. మీద అవార్డు ఎన్నిక కూడా జరగలేదు.

## దేవరోనితండా గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఇస్లావత్ శ్రీను ఏకగ్రీవం

కొండమల్లేపల్లి, 5డిసెంబర్, ప్రభాతవార్త:



దేవరోనితండా గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఇస్లావత్ శ్రీను నాయక్ ఏకగ్రీవ మయ్యారు. ఈ గ్రామపంచాయతీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీనునాయక్ టిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఆ తరువాత నామినేషన్ దాఖలు చేశారు. కొండమల్లేపల్లి మండల మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిటిసిలు ఇస్లావత్ శంకర్, బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచ్ బోడ యాదయ్య, రాజు, ఇస్లావత్ రాజు, బద్య భాను, రాము, బద్య రామచంద్రనాయక్, గౌరీ, వినోద్, రవి, తండాప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతులకు కాపాస్ కిసాన్ యాప్‌తో కష్టాలు...

### ...స్లాట్ బుకింగ్‌లో సాంకేతిక సమస్యలు

### ...తక్కువ ధరకే పత్తిని అమ్ముతున్న రైతులు

**చండూరు, 5డిసెంబర్, ప్రభాతవార్త:** రైతులకు కాపాస్ కిసాన్ యాప్‌తో తీవ్ర కష్టాలు పడుతున్నారు. పత్తి అమ్ముకుందామంటే యాప్ అందుబాటులో ఉండటంలేదు. రోజుల తరబడి నోస్లాట్ బుకింగ్ అని చూపించడంతో, యాప్ ఎప్పుడు ఓపెన్ అవుతుందో తెలియక రైతులు పగలు, రాత్రి ఎదురు చూస్తున్నారు. ఎప్పుడో ఒకసారి ఓపెన్ అయినా సాంకేతిక సమ్యలవలల పాత తేదీల్లో స్లాట్ బుక్ అవుతున్నట్లు తెలిపారు. మండలానికి చెందిన ఓ రైతు డిసెంబర్ 5వ తేదీన స్లాట్ బుక్ చేస్తే, 3వ తేదీన స్లాట్ బుక్ అయినట్లు మెసేజ్ వచ్చింది. కొందరికి మెసేజ్ వచ్చినా స్లాట్ బుక్ కావడంలేదని రైతులు ఆంధోళన చెందుతున్నారు. సిసిఐ కేంద్రాలలో మద్దతు ధరకు పత్తిని అమ్ము కోవాలనుకున్న రైతులు చేసేదిలేక తక్కువ ధరకు పత్తిని ప్రైవేట్‌వ్యాపారులకు అమ్ముకొని నష్టపోవాల్సి వస్తుందని ఆవేధన చెందుతున్నారు. అధికారులు స్పందించి రైతులకు యాప్ అందుబాటులోకి తెచ్చి ఎలాంటి సమస్యలు రాకుండా చూసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## అభ్యర్థి గుర్తులు.. ఓటరు గుర్తుంచుకునేలా..

### సామాజిక మాధ్యమం ద్వారా పంచాయతీ ఎన్నికల ప్రచారం

**చిట్యాల రూరల్, డిసెంబర్ 05, ప్రభాతవార్త :** గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ప్రచారానికి ఇంకా నాలుగు రోజుల సమయమే ఉండగా అభ్యర్థులు ప్రధానంగా సామాజిక మాధ్యమాలనే ప్రచార వేదికగా వినియోగించుకుంటూ ముందుకు సాగుతున్నారు. గ్రామ వార్డుల వారీగా ఎవరికి వారు వాట్సాప్ సమూహం ఏర్పాటు చేసుకుని, గ్రామాల, పార్టీల పేరిట ఇప్పటికే ఉన్న పలు సమూహాలలో ప్రచారపర్వాన్ని సాగిస్తున్నారు. వీటితో పాటు ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని సైతం ఆసరాగా చేసుకుంటున్నారు. ప్రత్యేక ఆకృతులను రూపొందించి ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సర్పంచి, వార్డు సభ్యుడిగా ఎన్నికల్లో విజయం సాధించేందుకు వ్యూహాలు పన్నుతున్నారు. సర్పంచి, వార్డు సభ్యుడిగా పోటీ చేసే అభ్యర్థులు కొత్తగా వాట్సాప్ గ్రూపులను పోటాపోటీగా ఏర్పాటు చేస్తున్నారు.

### సమయం ఆదా అయ్యేలా....

తక్కువ సమయంలోనే ఎక్కువ మంది ప్రజలకు చేరువయ్యేలా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నారు. చాలా వరకు గ్రామాల్లో మహిళలు, యువత, ప్రజలు వివిధ పనులు, ఉద్యోగరీత్యా, రైతులు వ్యవసాయ పనులు నిమిత్తం ఉదయం వెళ్లి సాయంత్రం, రాత్రి సమయాల్లో తిరిగి ఇళ్లకు వస్తున్నారు. వారిని ప్రత్యక్షంగా కలవలేని పరిస్థితి ఉండదు. ఈ తరుణంలో చాలా మంది అభ్యర్థులు తమకు అనుకూలంగా ఉన్న వారిని వాట్సాస్ సమూహంలో చేర్చి ప్రచారాన్ని చేపడుతున్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా వీడియో పాటలను బోడిస్తున్నారు. తమకు కేటాయించిన గుర్తులను ఓటర్లు గుర్తుంచుకునేలా ప్రత్యేకంగా రూపొందించిన సంక్షిప్త వీడియో పాటలతో పాటు బ్యాలెట్ నమూనా కాగితాలను, అభ్యర్థి గుర్తులను సైతం ఆయా సమూహాలో పంపిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.




## ఏసిబి వలలో డిప్యూటి తహసీల్దార్

చండూరు, 5డిసెంబర్, ప్రభాతవార్త:



రైతు నుండి సుమారు రూ. 20వేలు లంచం తీసుకుంటూ చండూరు డిప్యూటీ తహసీల్దార్, చంద్రశేఖర్ ఏసిబి అధికారులకు చిక్కారు. గట్టుప్పల్ మండలంలోగల తెరటుపల్లి గ్రామంలో అక్రమ రిజిస్ట్రేషన్‌పై సమాచార హక్కు చట్టం కింద వివరణ కోరగా, 20వేల రూపా యలను డిమాండ్ చేయడం తో, బాధితుడు ఇచ్చిన సమాచారం మేరకు ఏసిబి అధికారులు పట్టుకున్నారు. ఇంకా సమాచారం తెలియాల్సి ఉంది.

## డాన్‌బోస్కో కళాశాలలో వక్తృత్వ పోటీలు

చండూరు, 5డిసెంబర్, ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలో గల డాన్‌బోస్కో కళాశాలలో విద్యార్థులకు వక్తృత్వపోటీలను శుక్రవారం నిర్వహించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ప్రిన్సిపాల్ డా. ఫాదర్ విల్సన్ అధ్యక్షతన ఆర్టిఫీషల్ ఇంటలీజెన్స్ అనే అంశంపై ఈ పోటీ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాన్‌బోస్కో సంస్థల అధిపతి ఫాదర్ థామస్ సెంటియాగో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఫలంలో కొన్ని విత్తనాలు మాత్రమే ఉంటాయని, ఒక్కో విత్తనంద్వారా కొన్ని వేల ఫలాలు లభిస్తాయని, ఈ సంస్థలో అభ్యసించే ఒక్కో విద్యార్థిభవిష్యత్తులో వేల విజయాలను అందుకునే ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో సమాజానికి అద్భుతమైన సేవలందించాలని అన్నారు. ఆర్టిఫిషల్ ఇంటలీజెన్సీ సమాజానికి ఎంతో అవసరమని, విద్య, వైద్య, రక్షణ అనేక విభాగాలలో అత్యున్నత సేవలు అందిస్తుందని, దాని మనుగడ, పనితీరు సమాజానికి ఉపయోగపడేవాటికి ఉపయోగించి, మానవులు చేయలేని కఠిన విధులను నిర్వహించుకోవాలని, లేనిఎడల మానవాళికి ఎనలేని నష్టాలను తెచ్చిపెడుతుందని వివరించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి ప్రణయ్, ద్వితీయ కార్తీక్, తృతీయ బహుమతి అభిషేక్, కన్సోలేషన్ బహుమతి సాయితేజ గెలుపొందగా, వీరికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్, ఫాదర్ మరియన్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 05** మహాత్మా గాంధీ యూనివర్సిటీ కామర్స్ కాలేజ్ , ఎస్ఎఫ్ఐ (స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్రెం రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అనేక సమస్యలు ఉన్నప్పటికీ నాటి స్వతంత్రం నుండి ఇప్పటివరకు విద్యార్థులకు ఏ ప్రభుత్వంపట్టించుకోలేదు, పరిష్కారాలు చూపలేదు. అలాగే స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్ మెంట్, విద్యార్థులకు మౌలిక సదు పాయాలు ఏ యూనివర్సిటీలో గాని కళాశాలలో , పాఠశాలలు గాని సరైన సౌకర్యాలు లేకుండా విద్యార్థులని బలి తీసుకుంటున్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు అందుగ్గానువిద్యార్థులు చైతన్యం రావడానికి స్వతంత్రం, ప్రజా స్వామ్యం, సోషలిజం ఎస్ఎఫ్ఐ సిద్ధాంతాలు ప్రతి విద్యార్థికి వివరంగా నాటి నుండి నేటి వరకు ఎలా ఈ ప్రభుత్వాలు పరిపాలిస్తున్నాయో భవిష్యత్తులో విద్యార్థులు ఎలా ఎదగాలో అలాగే నేటి సమాజానికి విద్యార్థులే భవిష్యత్తులో నాయకులై ఈ సమాజాన్ని మార్చి దిద్దుతారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ కమిటీ సభ్యులు అఖిల్ , వినోద్ , మధు హరీష్ , విష్ణు జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త,** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను కట్టంగూర్ మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. శుక్రవారం కట్టంగూర్ మండల కేంద్రంలోని ఎమ్మెస్సార్ పంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో పాలొన్ని మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో అను సరించ వలసిన విధివిధానాలను పార్టీ శ్రేణులకు వివరించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు వారికి పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది



సుక్కయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజవాడ సైదులు, తండు అంజయ్య గౌడ్, కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, బుచ్చాల నాగలక్ష్మివెంకన్నగౌడ్, మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, కొంపెల్లి యాదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భూసారాన్ని కాపాడుకుందాం..

## కోణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నేల దినోత్సవం



**కట్టంగూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త,** పంట మార్పిడి చేసి భూసారాన్ని కాపాడుకుందామని కోణం ఫౌండేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కోణం ఫౌండేషన్ ఆధ్వర్యం లో మండలంలోని గంగదేవిగూడెం కోణం కట్టంగూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ వద్ద రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోణం ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ అన్నింటిని కుళ్లిపోయేలా చేసే నేల విత్తనాలకు మాత్రం జీవం పోస్తుందన్నారు. నేల పరిరక్షణ సుస్థిర వ్యవసాయానికి ఎంతో దోహదపడుతుందన్నారు. మనిషి మనుగడ మట్టితోనే ముడిపడి ఉందన్నారు. నేల ప్రాముఖ్యతను, భూసార పరిరక్షణ ఆవశ్యకతను రైతులకు వివరించారు. నేల ఆరోగ్యంగా ఉంటేనే మనం తినే ఆహారం స్వచ్ఛంగా ఉంటుందని తద్వారా మానవ ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రస్తుతం అధిక మోతాదులో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడటంతో పాటు భూసార పరీక్షలు కూడా చేయించక పోవడం వల్ల నేల, నీరు, గాలి కలుషితమై పర్యావరణ సమ తుల్యత దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కలుషితమైన నేలల్లో పండిన ఆహారాన్ని తినడం వల్ల ప్రజలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని గుర్తుచేశారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గించి బయో ఫెర్టిలైజర్స్, జీవామృతం, ఘనజీవామృతం, బయోచార్, పశువుల పేడ, వర్మీ కంపోస్ట్ వంటి సేంద్రియ ఎరువులను వినియోగించాలని సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని, సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు వాడాలని కోరారు. భావి తరాలకు, మన పిల్లలకు సారవంతమైన భూమిని అందించడమే లక్ష్యంగా రైతులు నేల తల్లిని కాపాడుకోవా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్బన్ మింట్ సీఈఓ వెంకట్, కోణం కట్టంగూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఛైర్మన్ సిహెచ్. సైదమ్మ, సీఈఓ రమేష్, ఎఫ్ పీ ఓ సలహాదారుడు నంద్యాల నర్సింహారెడ్డి, ఐఆర్‌డిఎస్ ప్రతినిధి రమేష్ పాల్గొన్నారు. అలాగే కార్యక్రమ నిర్వాహకులు కోణం ఫౌండేషన్ ఫీల్డ్ ఫెసిలిటేటర్లు అంజయ్య, పరశురామ్ రైతులు యాదయ్య, రాంరెడ్డి, లింగయ్య, శేఖర్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మా ఓట్లు అమ్మకానికి కాదు... సేవకులకే

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 05**

మా ఓట్లు అమ్మకానికి కాదు, సేవకులకే ఓట్లు అంటూ నల్గొండ జిల్లా నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఓ ఇంటిపై వెలసిన బ్యానర్ అందరినీ ఆకట్టుకుంటుంది. నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ లో గతంలో ఒకటో వార్డు సభ్యురాలిగా సేవలందించిన దేవరశెట్టి రుక్మిణి నారాయణ, గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తమ ఇంటిపై ఓట్లు అమ్మకానికి కావు సేవకులకే మా ఓట్లు అంటూ బ్యానర్ను ప్రదర్శించింది. ఈ బ్యానర్ అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా ఇంటికొచ్చి ఓటు అడిగే నాయకులు సైతం చూస్తూ ఆశ్చర్య






పోతున్నారు. మార్పు రావాలంటే ఇలాంటి చైతన్యం అవసరమని ప్రతి ఒక్కరు ఓటును అమ్ముకోకుండా సేవ చేసే నాయకులకి ఓటు వేయాలని ఆమె అన్నారు. ఒకవేళ ఓటు వేయడానికి డబ్బు తీసుకుంటే ఎన్నికల అనంతరం ఓటరు తమ పని కోసం గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్ళితే, నాయకుల వద్దకు వెళ్లినా, మన పట్ల చిన్నచూపు చూడడంతోపాటు, పని అడిగితే చేయలేని పరిస్థితి ఎదురవుతుందని, అందుకే ఓటు చాలా విలువైందని, అలాంటి ఓటును చక్కగా వినియోగించు కుని మంచి అభ్యర్థిని ఎన్నుకొని ఓటు వేయాలని తద్వారా గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆమె కోరారు. గతంలో వార్డు సభ్యురాలిగా ఉన్నప్పుడు ఉపసర్పంచి ఎన్నిక కోసం డబ్బులు, బంగారం ఆశ చూపినప్పటికీ నేను వాటికి అమ్ముడు పోకుండా స్వచ్ఛందంగా ఓటు వేసి బాణాల భాస్కర్ రెడ్డికి మద్దతునిచ్చి ఉపసర్పంచ్ అయ్యేందుకు సహకరించాన ని అన్నారు. నిజాయితీగా ఓటు వేసినప్పుడే ప్రజాప్రతినిధులను నిలదీయగలమని, కాబట్టి ఎవరు తమ విలువైన ఓటును అమ్ముకోకుండా నిజమైన ప్రజా సేవకులను ఎన్ను కోవడానికి రాజ్యాంగం ఇచ్చిన విలువైన హక్కును నిజాయితీగా వాడు కోవాలని పిలుపునిచ్చారు. తన ఇంటిపై ఏర్పాటుచేసిన బ్యానర్ను చూసి ఎంతోమంది ఆలోచన చేస్తున్నారని, అందరిలో చైతన్యం కలిగించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తనను కలిసి అభినందనలు తెలుపుతున్నారని ఇటువంటి చైతన్యం ప్రతి ఒక్కరిలో రావాలని కోరుకుంటున్నానని మాజీ వార్డు సభ్యురాలు దేవర్శెట్టి రుక్మిణి నారాయణ అన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 05**

ఏ వ్యాపారమైన నిజాయితీగా ఉంటూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించిన వారికే అందరి మన్ననలు అందుతాయని వారి వ్యాపార అభివృద్ధి కూడా జరుగుతుందని నార్కెట్పల్లి మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ అన్నారు శుక్రవారం పట్టణ కేంద్రంలోని రామలింగేశ్వర బేకరీ ని ఆయన ప్రారంభించి మాట్లాడారు అన్నింట కల్తీ జరుగుతున్న ఈ ఆహార పదార్థాలు నాణ్యమైనవే విక్రయించి ప్రజల ఆరోగ్యాన్ని కూడా కాపాడాలని బేకరీ నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో బేకరీ నిర్వాహకులు కిషన్, వారి కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, మాజీ ఎంపీటీసీ దుబ్బాక పావని శ్రీధర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# సర్పంచ్ బరిలో నిలిచిన మాజీ ప్రజాప్రతినిధులు

**చిట్యాల రూరల్, డిసెంబర్ 05, ప్రభాతవార్త :**

చిట్యాల మండలానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులతో పాటు నామినేటెడ్ పదవులను నిర్వహించిన నేతలు మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధమయ్యారు. ఈనెల 11న జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వీరంతా సర్పంచ్ బరిలో నిలిచారు. మండలం లోని గుండ్రాంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న బండ గిరిజ 2014 నుంచి 2019 వరకు ఆగ్రామ ఎంపీటీసీ సభ్యురాలిగా పనిచేశారు. పిట్టంపల్లి గ్రామంలో 2014 నుంచి 2019 వరకు సర్పంచ్ గా విధులు నిర్వహించిన దేవరపల్లి వసంత ఈసారి బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో మళ్ళీ అదే స్థానానికి పోటీ చేస్తున్నారు. పెద్దకాపర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న కాటం వెంకటేశం 201718 మధ్య కాలంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేశారు. అదేవిధంగా చిన్నకాపర్తి గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో బరిలో ఉన్న రుద్రారపు భిక్షం 2014 నుంచి 2019 వరకు ఆగ్రామ ఎంపీటీపీ సభ్యుడిగా, 2020 నుంచి 2023 వరకు వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించారు. ఏపూర్ గ్రామ ఉపసర్పంచ్ గా 2019 నుంచి 2024 వరకు విధులు నిర్వహించిన సురిగి లింగస్వామి ఈసారి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు. ఇప్పుడు వీరంతా మరోమారు బరిలో నిలిచారు.

# కాంగ్రెస్ గూటికి మాజీ పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు యాదవ్

## ఎమ్మెల్యే వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**కట్టంగూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త,** మండలంలోని అయిటిపాముల



గ్రామపంచాయతీ పరిధిలోని రసూల్ గూడెం నకు చెందిన కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్ శుక్రవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సమక్షంలో టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం నూక సైదులు యాదవ్ మెడలో కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. అనంతరం నూక సైదులు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ పార్టీలో ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో చేరినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, ఐటి పాముల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బెజవాడ సైదులు, తండు అంజయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ముత్యాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 486 నామినేషన్ల దాఖలు

**మోటకొండూర్, డిసెంబర్ 05, ప్రభాతవార్త:** మండలంలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఈనెల 03,04, 05 ,తేదీల్లో మూడు రోజులు పాటు నామినేషన్లు దాఖలైనట్లు ఎం పీ డీ వో ఇందిరా తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మండ లంలో 20 గ్రామపంచాయతీ సర్పంచులకు గాను 109 నామినే షన్లు ,170 వార్డు మెంబర్లకు గాను 377 నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు. ఆన్లైన్ ప్రక్రియ కొనసాగు తున్నట్లు తెలిపారు.

నల్లగొండ వార్త

# ఎంవిఎన్ జీవితం అందరికీ ఆదర్శనీయం

ప్రతియేటా ఉచిత మోకాలు చిప్ప ఆపరేషన్లు చేయడం అభినందనీయం

ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు

ఆయన స్ఫూర్తిని కొనసాగించేందుకే సేవా కార్యక్రమాలు : డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి



**నల్గొండ టౌన్ డిసెంబర్ 05, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మల్లు వెంకట నరసింహారెడ్డి జీవితం అందరికీ ఆదర్శనీయమని, ఆయన అందించిన పోరాట స్ఫూర్తిని, మానవత విలువలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు, నీలగిరి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రమేష్, మాజీ అధ్యక్షురాలు డాక్టర్ అనిత రాణి అన్నారు. శుక్రవారం నల్లగొండలోని సత్యవతి హాస్పిటల్ లో మల్లు వెంకట నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆమె మనవడు, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణానికి చెందిన 94 సంవత్సరాల కంది సూర్య నారాయణ గారికి ఉచిత మోకాలు చిప్ప మార్పిడి ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఎన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్లు పుల్లారావు, రమేష్, అనిత రాణి మాట్లాడుతూ.. ఎంవిఎన్ జీవితమంతా త్యాగాలమయం అంటూ జీవితాంతం నిరుపేదల కోసం అభ్యున్నతి కోసం పరితపించారని గుర్తు చేశారు. ఆయన చరిత్రను మర్చిపోకుండా భవిష్యత్ తరాలకు అందించేందుకు ఆయన పేరుతో నిర్వహించే సేవా కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ప్రతీ యేటా వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఉచిత మోకాలు మార్పిడి ఆపరేషన్ అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు. ఎంవిఎన్ మనవడు, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు మల్లు అరుణ్ రెడ్డి మాట్లాడుతూ.. సాయుధ పోరాట యోధుడు ఎంవిఎన్ తన జీవితాన్ని అట్టడుగు వర్గాల కోసం ధారపోసిన గొప్ప నాయకుడు అన్నారు. గొప్ప వ్యక్తుల స్ఫూర్తిని ముందుకు తీసుకు పోయేందుకు ఇలాంటి కార్యక్రమం దోహద పడతాయని భావిస్తున్నట్లు చెప్పారు. అందుకే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తోనూ మరింత ముందుకు తీసుకుపోతామని, ఇందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్న సత్యవతి హాస్పిటల్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. సత్యావతి హాస్పిటల్ ఎండి డాక్టర్ రామమనోహర్ మాట్లాడుతూ.. మల్లు వెంకట నరసింహారెడ్డి స్ఫూర్తిగా ఎన్నో కార్యక్రమాలు ప్రతి సంవత్సరం చేయడం చాలా సంతోషకరమన్నారు. అందులో మా సత్యవతి హాస్పిటల్ భాగస్వామ్యం కావడం ఇంకా సంతోషంగా ఉన్నదని, మేము కూడా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని చెప్పారు. ఉచిత మెడికల్ క్యాంపు లు, నిరుపేదలకు ఉచిత సర్వీస్ కూడా అందిస్తున్నామని వివ రించారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పీ నర్సి రెడ్డి మాట్లాడుతూ.. విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతినెల మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, అలాగే మల్లు వెంకట్ నరసింహా రెడ్డి వర్ధంతి సందర్భంగా పేద ప్రజలకు ఉచిత మోకాలు చిప్ప మార్పిడి నల్లగొండలోని సత్యవతి హాస్పిటల్ లో వారి మనవడు మల్లు అరుణ్ కుమార్ రెడ్డి చేస్తున్నారని చెప్పారు. డాక్టర్ అరుణ్ కి సత్యవతి హాస్పిటల్ యజమాన్యానికి ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. వైద్య సేవలు కాకుండా విద్యార్థులకు కరాటే ఉచిత కంప్యూటర్ శిక్షణ, మహిళలకు టైలరింగ్, క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. మా సంస్థ చేస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, డాక్టర్ సంపద, డాక్టర్ జానకి, సత్యవతి వైద్యశాల ఎండి సత్యనారాయణ, కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్యాకల్టీ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి పేద విద్యార్థి ఉపకార వేతనం పొందేలా అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త డిసెంబర్ .0 5.** శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆమె మండల విద్యాశాఖ అధికారులు, సంక్షేమ శాఖల అధికారులతో పాఠశాల విద్యార్థుల స్కాలర్షిప్ ల మంజూరు పై సమీక్ష నిర్వహించారు. వచ్చే శుక్రవారం నాటికి జిల్లాలో స్కాలర్షిప్ ల దరఖాస్తులు 30 శాతం దాటాలని ఆమె లక్ష్యాన్ని విధించారు. ఇందుకు ఎంఈఓ లు అంకితభావంతో పనిచేయాల్సిందిగా కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కులం ధ్రువపత్రం విషయంలో తహసిల్దార్లు జాప్యం లేకుండా సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశించారు. బ్యాంక్ అధికారులు బ్యాంక్ అకౌంట్ ప్రారంభించే విషయంలో పూర్తి సహకారం అందించాలని, విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ లను గ్రీన్ ఛానల్ ద్వారా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎల్ డి ఎం క్రామిక్ ను ఆదేశించారు. ప్రత్యేకించి స్కాలర్షిప్ల కోసం ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ గ్రూపులో సమస్యలను పోస్ట్ చేయాలని చెప్పారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఎంతోమంది పేదవారు, కుటుంబం లో తల్లి లేదా తండ్రి లేని వారు స్కాలర్షిప్ల కోసం దరఖాస్తు చేసుకొంటున్నారని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులు మానవతా దృక్పథంతో ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్ వచ్చేలా పనిచేయాలని ఆమె కోరారు. రెవిన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శశికళ, ఎల్డీఎం క్రామిక్, మండల విద్యాశాఖ అధికారులు ,సంక్షేమ శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు

## త్రివిధ దళాలకు ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఉంది

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త డిసెంబర్ 5** ఈనెల 7న నిర్వహించనున్న సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యా లయం వద్ద ఆమె త్రివిధ దళాలకు బాసటగా డొనేషన్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్రివిధ దళాలు ఎల్లా వేళలా దేశాన్ని సంరక్షిస్తు న్నందునే అందరూ ప్రశాంతంగా బ్రతుకగలుగుతున్నామని, అలాంటి సైనికులకు సహకారం అందించడంలో ప్రతి ఒక్కరు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. త్రివిధ దళాల సైనికులకు బాసటగా నిలిచేందుకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవం గా నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ముందుగా ఎన్. సి. సి క్యాడెట్లు. స్కౌట్ గైడ్స్ క్యాడెంట్లు జిల్లా కలెక్టర్ డ్రమ్స్ తో స్వాతం పలికారు అనంతరం జిల్లా కలెక్టర్ సాయి దళాల దినోత్సవ సూచికగా బ్యాడ్జిని అలంకరించగా జిల్లా కలెక్టర్ సాయి దళాల సహకారార్థం నిధులు డొనేట్ చేశారు జిల్లా సైనిక సంక్షేమ అధికారి టి .వనజ, ఆర్డిఒ వై. అశోక్ రెడ్డి, మాజీ సైనికుల సంక్షేమ అసోసియేషన్ అధ్యక్షులు కే. భాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ రాజు, సభ్యులు శ్రీనయ్య ,రాములు తదితరులు ఉన్నారు .



## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పటిష్ఠ భద్రత

భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

.ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ప్రత్యేక స్థలాలు ఏర్పాటు



**నల్లగొండ. ప్రతినిధి ప్రభాత వార్త. డిశంబర్05** రేపు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవరకొండ పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్, సభా ప్రాంగణం, వివిపి పార్కింగ్, పబ్లిక్ పార్కింగ్ లను పరిశీలించి ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి తెలిపారు. సి.యం పర్యటనలో భాగంగా బందో బస్తుగా ఎస్పీలు, ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 10 మంది డీఎస్పీలు, 36 మంది సిఐలు, 115 మంది యస్.ఐతో కలిపి మొత్తం 1250 మందితో పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.రేపటి సభకు ఎలాంటి వాంఛనీయ సంఘటన జరగకుండా హెలిపాడ్ నుండి కాన్వాయ్ లో పబ్లిక్ మీటింగ్ కి వచ్చే వరకు బందోబస్తును రోడ్ ఒపెనింగ్ పార్టీలు, రోఫ్ పార్టీలు, పెట్రోలింగ్ టీములు, ట్రాఫిక్ డైవర్షన్, పికెటింగ్, రూఫ్ టఫ్ సెంట్రి లు, బాంబ్ స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ టీములు, క్విక్ రెస్పాన్స్ టీములు, పార్కింగ్ బందో బస్తును ఏర్పాటు చేసి సెక్టార్లుగా విభజించి,ఆయా సెక్టార్లకు డీఎస్పీ లను ఇన్చార్జీలుగా నియమించడం జరిగిందన్నారు. పబ్లిక్ మీటింగ్ కి వచ్చే ప్రజలకు వి.ఐ.పి లకు ప్రత్యేకంగా ఏడు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ప్రవేశ మార్గాలు అను గుణంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అనంతరం బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి పోలీస్ అధికారులకు బందోబస్తు గురించి పలు సూచనలు తెలిపుతూ సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని,సభ పూర్తి అయ్యేవరకు పటిష్ఠ భద్రత కల్పించాలని ఆదేశించారు.

## నల్లగొండ బిఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కీలక నిర్ణయం

నల్గొండ టౌన్ డిసెంబర్ 05, ప్రభాతవార్త:



నల్లగొండ పట్టణ 17వ వార్డు, పద్మా నగర్కు చెందిన మహమ్మద్ నజీర్ కు కొత్త బాధ్యతలు.పార్టీ ఆదేశాల మేరకు నజీర్ను బిఆర్ఎస్ నల్లగొండ పట్టణ మైనార్టీ విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వుల జారీ.నజీర్ నియామకంతో బిఆర్ఎస్ మైనార్టీ విభాగంలో కొత్త ఉత్సాహం.నియామక కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, నాయకుడు పెండెం ధనుంజయ పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి

**బీబీనగర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

:ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ, విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ను కలెక్టర్ ఎం. హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భంగా పదవ తరగతిలో ఎంత మంది విద్యార్థులుచదువుతున్నారని, ఈరోజు ఎంత మంది వచ్చారని ఆరా తీశారు. ఎంత మంది విద్యార్థులు హాజరు కాలేదని ప్రధానోపాధ్యాయున్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు . స్కూల్ కి రాని విద్యార్థుల ఇండ్లకు ఫోన్ చేసి ఎందుకు రాలేదు అడిగితెలుసుకుంటున్నారా అని పదవ తరగతి చదివే ప్రతి విద్యార్థి రోజు స్కూల్ కి వచ్చేల చూడాలని ఉపాధ్యాయులకి తెలిపారు. గణితంలో లెక్కలు అడిగి, విద్యార్థుల చేత చేయించారు. లెక్కలు సులువుగా అర్థం అయ్యేలా వారికి బోధించారు. మధ్యాహ్న భోజనాన్ని తనికీ చేసి, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెడుతున్నార లేదా అని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించారు. ప్రతి రోజు సాయంత్రం పదవ తరగతి విద్యార్థులకు



స్పెషల్ క్లాసులు అవుతున్నాయా విద్యార్థులు అందరూ హాజరు అవుతున్నారా అని విద్యార్థులను అడిగారు. ఈ విద్యా సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఇప్పటి నుండే పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరు కష్టపడి చదవాలని సూచించారు.

## బి ఎన్ తిమ్మాపురం సర్పంచ్ గా ఎడ్ల వెంకటరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**భువనగిరి రూరల్ డిసెంబర్ 5 ప్రభాతవార్త :**

భువనగిరి మండల పరిధిలోని బియన్ తిమ్మాపురం సర్పంచిగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎడ్ల వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా బిఆర్ఎస్



పార్టీ సర్పంచులు ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై గల వ్యక్తాలని కోరారు.

## అభ్యర్థుల్లో టెన్షన్ ...టెన్షన్

**ముగిసిన స్థానిక ఎన్నికల చివరి విడతనామినేషన్ల పర్వం చివరి విడత, చివరి రోజు పోటాపోటీగా నామినేషన్లు డిసెంబర్ 11న తొలివిడత పోలింగ్**

**1286 వార్డు స్థానాలకు గాను 243 వార్డు స్థానాలు ఏకగ్రీవం137 సర్పంచి స్థానాలకు 397 మంది బరిలో..1040 వార్డు స్థానాలకు 2436 మంది అభ్యర్థులు పోటీలో..**

స్థానిక సంస్థల ఎన్నికల వేడిలో జిల్లావ్యాప్తంగా రాజకీయ చర్చలు కాస్త కకావికలమవుతున్నాయి. చివరి విడత నామినేషన్ల పర్వం ముగియడంతోనే అభ్యర్థుల్లో టెన్షన్ కొత్త ఎత్తులకు చేరుకుంది. చివరి రోజు వరకు సాగిన పోటాపోటీ నామినేషన్లతో ఎన్నో గ్రామాల్లో వాతావరణం వేడెక్కింది.

### ఎన్నికల నిర్వాహణకు అధికారులు సిద్ధం.

.డిసెంబర్ 11 జరగనున్న తొలివిడత పోలింగ్ కోసం జిల్లా కలెక్టరేట్ నుంచి గ్రామస్థాయి వరకు అధికారులు సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ బూతుల ఏర్పాటు, సిబ్బంది నియామకం, భద్రతా చర్యలు, సున్నిత గ్రామాల గుర్తింపు ప్రక్రియ వేగంగా పూర్తి చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ, బందోబస్తుప్లానింగ్, ఇంటర్మీడియేట్ పాయింట్ల వద్ద చెక్ పోస్టుల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టారు.

### తొలి విడత ఎన్నికలు జరగనున్న మండలాల్లో 16 గ్రామాలు ఏకగ్రీవం..

యాదాద్రి భువనగిరి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ భాగంగా తొలివిడత ఎన్నికలు జరగనున్న ఆరు మండలాల పరిధిలోని 1503 గ్రామపంచాయతీలో 12 86 వార్డు స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేలా జిల్లా ఎన్నికల అధికారి నోటిఫికేషన్ జారీ చేశారు ఇందుకు సంబంధించిన నిర్వహణ ప్రక్రియ సజావుగా కొనసాగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ పర్వం ముగియడంతో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఆలేరు మండలంలో 16 గ్రామపంచాయతీలకుగాను ఒక గ్రామ పంచాయతీ ఏకగ్రీవం కాగా మిగిలిన 15 గ్రామ పంచాయతీ స్థానాలకు 49 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. అలాగే 140 వార్డు స్థానాలకు గాను 12 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా మిగిలిన 128 స్థానాల గాను 34 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు .ఆత్మకూరు మండలంలో 23 గ్రామ పంచాయతీల గాను రెండు గ్రామపంచాయతీలు ఏకేగ్రం కాగా మిగిలిన 21 గ్రామపంచాయతీ స్థానాలకుగాను 51 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇదే మండలంలో 192 వార్డు స్థానాలకు గాను 26 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 166 వార్డు స్థానాలకుగాను 378 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు . అదే బొమ్మలరామారం మండలంలో 35 గ్రామ పంచాయతీల గాను నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవ ఎన్నిక కాగా మిగిలిన 31 గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల గాను 86 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇదే మండలంలో 284 వార్డు స్థానాలకు గాను 61 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 222 స్థానాలకు గాను 494 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. రాజాపేట మండలంలో 23 గ్రామపంచాయతీలో రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రం కాగా మిగిలిన 21 గ్రామపంచాయతీలో గల సర్పంచి ఎన్నికల గాను 63 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు .ఇదే మండలంలో 266 వార్డు స్థానాలకు గాను 23 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా కాగా మిగిలిన 182 వార్డు స్థానాలకు గాను 434 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. తుర్కపల్లి మండలంలో 33 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను ఐదు గ్రామపంచాయతీ స్థానాలు ఏకగ్రీవంగా మిగిలిన 28 గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు గాను 88 అభ్యర్థులు పోటీ పడుతున్నారు .ఇదే మండలంలో 266వార్డు స్థానాలకు గాను 92 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 173 వార్డు స్థానాలకు గాను 434 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. అదే యాదగిరిగుట్ట మండలంలో 23 గ్రామపంచాయతీ స్థానాలకు గాను రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 21 గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల కుగాను 60మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇదే మండలంలో 198 వార్డు స్థానాలకుగాను 29 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 169 వార్డు స్థానాలకు గాను 392 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. తొలివిడత జిల్లా వ్యాప్తంగా 153 గ్రామపంచాయతీ ల్లో సర్పంచ్ ఎన్నికలకుగాను 16 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 137 గ్రామ పంచాయతీలకు గాను 397 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అలాగే 1286 వార్డు స్థానాలకు గాను ఇప్పటివరకు 243 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా మిగిలిన 10 40 వార్డు స్థానాలకు గాను 2436 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

### వార్డు స్థాయిలో భారీ పోటీ..

.మొత్తం 1286 వార్డు స్థానాలలో 243 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 1040 వార్డు స్థానాలకు 2436 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అంటే ప్రతి వార్డు స్థానానికి సగటున దాదాపు 2.3 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. వార్డు స్థాయిలో జరుగుతున్న ఇంటింటికీ ప్రచారం, యువతతో పాటు మహిళా ఓటు ఆకర్షణ దిశగా అభ్యర్థులు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

### సర్పంచి ఎన్నికల్లో పోటీ హోరాహోరీ.

.153 గ్రామాల్లో 137 సర్పంచి స్థానాలకు 397 మంది బరిలో నిలవడం ఈసారి ప్రధాన హైలైట్‌గా నిలిచింది. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి సర్పంచి అభ్యర్థులు వేరువేరు అస్త్రాలను ప్రయోగిస్తున్నారు .నీటి సమస్య, రహదారులు, వెలుగు, సంక్షేమ ప్రయోజనాలు వంటి అంశాలు చర్చల కేంద్రబిందువు అవుతున్నాయి.

### అభ్యర్థుల్లో టెన్షన్‌టెన్షన్.

..నామినేషన్ల పరిశీలన పూర్తయి, ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత అభ్యర్థుల్లో ఉత్కంఠ కలకాలం కనిపిస్తోంది. ఇప్పుడైతే డిసెంబర్ 11న జరగనున్న తొలి విడత పోలింగ్ ముందు ఓటర్ల మనసులు మార్చగల అవకాశాలు తగ్గిపోవడంతో ప్రచార యుద్ధం ఇంటింటి సందర్శనలపై నిలిచిపోయింది. పొలాల్లో విత్తనాలు చల్లినట్లే ప్రతి ఇంటికీ మాట ఇచ్చేందుకు పోటీ పడుతున్న అభ్యర్థుల కష్టాలు మరోవైపు చాలా గ్రామాల్లోసంఘ బలంకుల సంఘాల రాజకీయాలు మరోవైపు, పాత పంచాయతీ వివాదాలు, ప్రభుత్వ పథకాలు అమలు తీరుపై ప్రభావం చూపుతున్నాయి.

### సున్నిత గ్రామాలపై ప్రత్యేక నిఘా.

.ఎన్నికల హాట్‌స్పాట్లుగా గుర్తించిన గ్రామాల్లో అదనపు బలగాలు నియమించారు. గత ఎన్నికల్లో గొడవలు జరిగిన కొన్ని పంచాయతీలను అధికారులు ప్రత్యేక పర్యవేక్షణలోకి తీసుకున్నారు. డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేపట్టే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నారు.

### డిసెంబర్ 11 పోలింగ్‌తో మొదలయ్యే అసలు పరీక్ష.

.డిసెంబర్ 11న తొలివిడత పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభం కానుంది. పల్లెల్లో పండగలా కనిపించే పోలింగ్ దినాన్ని దృష్టిలో పెట్టుకొని పల్లె ప్రజలు కూడా చురుగ్గా ఉన్నారు. ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు అధికారులు ఆశిస్తున్నారు. గ్రామాల్లో ఇప్పుడు ఎవరు గెలుస్తారు? విడతలవారీగా పోలింగ్ ముగిసే వరకు ఈ టెన్షన్ అభ్యర్థులను వదిలేలా కనిపించడం లేదు.

## భువనగిరి వార్త



## పల్లెగూడెం గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం

**బీబీనగర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:**



మండలంలోని పల్లెగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ బరిలో అప్పారెడ్డి బలరాం రెడ్డి, పల్లె యాదిరెడ్డి నామినేషన్ల దాఖలు చేయగా నామినేషన్ల ఉపసం హరణ ద్వారా పల్లే యాదిరెడ్డి ఉపసంహరణ చేసుకోవడం ద్వారా అప్పారెడ్డి బలరాం రెడ్డి ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నికైనారని ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బలరాం రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి సేవా చేసే అవకాశం కల్పించిన గ్రామ పెద్దలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా పని చేస్తానని ఆయన చెప్పారు.

## రాముని గుండ్ల తండ గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం

**బీబీనగర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



:మండలంలోని రాముని గుండ్ల తండ గ్రామ సర్పంచ్ గా బానోతు గోపీ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం గ్రామ పంచాయతీ నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా బరిలో నిలిచిన ప్రత్యర్థి ఉపసంహరించుకోవడంతో బానోత్ గోపి నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పించిన గ్రామ పెద్దలకు, ప్రజలకు బానోత్ గోపి నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## 73 మంది ని బైండ్ ఓవర్

**మునగాల, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని బరాఖత్ గూడెం, తిమ్మారెడ్డి గూడెం, నారాయణ గూడెం, కొక్కిరేణి, గ్రామం లో కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం ,సిపిఐ , ఎమ్మెల్ పార్టీలకు చెందిన 73 మంది నాయకులను మండల కేంద్రంలోని డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ ఎదుట బెండవర్ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరిపై ఐదు లక్షల రూపాయలు వ్యక్తిగత పూచికత్ పై బైండ్ఓవర్ చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు, ఎన్నికల సమయం లో గానీ లేదాఎన్నికలు ముగిసిన తర్వాత గాని గ్రామంలో ఎలాంటి కొట్లాటలు గొడవలు చేసినా ఇట్టి 73 మందిపై 5లక్షల రూపాయల జరిమాన విధించి కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు నాయకుల కార్యకర్తల బ్యాండ్ అవర్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నిక నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలని తెలిపారు. కక్షలు కార్పన్యాలకు పోయి కేసుల పాలు కావొద్దు అన్నారు.

## జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ఈనెల 9న నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో నిర్వహించ తలపెట్టిప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ ) నల్లగొండ జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయాలని పిడిఎస్ యూ జిల్లా ఇంచార్జి ఇందూరు సాగర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మిర్యాలగూడ లో సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా మహాసభ అనంతరం జనవరి 5,6,7 తేదీలలో వరంగల్ లో రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థి సమస్యల పరిష్కారం కై అహర్నిశలు పోరాడుతున్న పీ డీ ఎస్ యూ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని



జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి పోలె పవన్, నాయకులు ఐ లోకేష్, వెంకటేష్, హరీష్, సిద్దు, కామళ్ళ సంజయ్, ప్రవీణ్, వి. రాజు, స్వామి, కిరన్,ప్రణయ్ పాల్గొన్నారు.




## అంబేద్కర్ వర్ధంతి జయప్రదం చేయాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం చేపడుతున్న భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు జయప్రదం చేయాలని సంఘం ప్రతినిధి కొమ్ము శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గాంధీ పార్క్ స్కూల్ నుండి 8 గంటలకు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ పట్టణ ప్రముఖులు, అధికారులు, నాయకులు అంబేద్కర్ అభిమానులు,మహిళలు, విద్యార్థిని విద్యార్థులు,కవులు కళాకారులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# హక్కుల సాధనకు కార్మికులు ఉద్యమాలు చేయాలి

మిర్యాలగూడ. డిసెంబర్ 5 ప్రభాతవార్త

హక్కుల సాధన కోసం కార్మికులు ఉద్యమాలు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాసేందుకు కొత్త చట్టాలను తీసుకువచ్చిందని విమర్శించారు. కార్మికుల సంక్షేమం కోసం ఉన్న అనేక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలను తీసుకురావడం వల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కార్మికులుకు అన్యాయం జరిగినప్పుడు ప్రశ్నించే తత్వం లేకుండా పోతుందని కనీసం సంఘాలు ఏర్పాటు చేసుకునే అర్హత కూడా ఉండకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త చట్టాల రద్దు కోసం కార్మికులు బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులు ఐక్యంగా ఉండి ఉద్యమాలు నిర్వహించి కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పి కొట్టాలని కోరారు. అనంతరం యూనియన్ నూతన అధ్యక్షుడుగా షేక్ పాషాను ఎన్నుకున్నారు.



ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సిఐటియు నాయకులు బావాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, అరుణ, బి ఎం నాయుడు, మంద రాజు, నశీర్, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీ ఆర్ ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ గ్రామాలలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. మిర్యాలగూడ మండలం కాల్వపల్లి తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి హ్యాండ్ ఇచ్చిన ముఖ్య నాయకులు బీ ఆర్ ఎస్ లో చేరగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావ్ వారికి గులాబీ కండువలు కప్పి స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాదావత్ వనిత ప్రతాప్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీ ఆర్ ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ అధికారం వచ్చి రెండేళ్లవుతున్నా హామీలు అమలు చేయడంలో విఫలం అయిన కాంగ్రెస్ కమిషన్ల కోసం అవినీతి పాలనను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, నాయకులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, జెట్టి లింగయ్య, భిక్షా నాయక్, తలకొప్పుల సైదులు, చెన్నబోయిన వీరయ్య, మాజీ సర్పంచ్ దొంద రామరాజు యాదవ్, భూక్య సేవా నాయక్, ప్రేమ్ నాయక్ ఉన్నారు.

## గంజాయి రవాణా చేస్తుండగా పట్టుబడిన నిందితులు



పెద్దవూర డిసెంబర్ 5 ప్రభాతవార్త

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం నుండి ఇద్దరు వ్యక్తులు అక్రమంగా గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన సంఘటన పెద్దవూర పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది మిర్యాలగూడ డిఎస్పి కె రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి సాగర్ మండలం శ్రీరాం పల్లి గ్రామానికి చెందిన దేశంవిజయేందర్ రెడ్డి,బరిగల మహేష్ స్నేహితులు కలిసి గంజాయికి అలవాటు పడి డిసెంబర్ 4వ తేదీన ఉదయం మాచర్ల కు వెళ్లి ఎప్పుడు కొనుగోలు చేసే వ్యక్తుల ఐన షేక్ గాలిబ్, మంజుల శ్రీను వద్ద 1.5 కేజీలగంజాయి కొనుగోలు చేశారు. వారి వద్ద గంజాయి లేకపోవడంతో వారికి 31,000 రూపాయలుఇచ్చి మిగతా 2000 శుక్రవారం రోజున ఇస్తామని తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నంసుమారు 12:30 గంటల సమయంలో నీ మా నాయక్ తండ పరిధిలోని సమ్మక్క సారక్క ఎక్స్ రోడ్ వద్ద మాచర్లకు చెందిన షేక్ గాలి బ్,మంజుల శ్రీనులు వచ్చి గంజాయిని వారికి ఇచ్చి, రూపాయలు 2000 తీసుకుంటూ ఉండగా పోలీసులు వాళ్లను పట్టుకున్నారు. మంజుల శ్రీను, షేక్ గాలి బ్, దేశం విజయేందర్ రెడ్డి, బరిగల మహేష్ నిందితులు అరెస్టు చేశామనికొమ్మర రమణ, చల్ల పెద్ద ఆంజనేయులు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరి వద్ద నుండి ఒక యూనికాన్ బైక్ మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారుఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తనలో భాగంగా సీఐ శ్రీను నాయక్ గారి పర్యవేక్షణలో పెద్దవూర ఎస్సై వైప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది హరిలాల్ లోకేష్ రెడ్డి మహేష్ రాజు కిషన్ నరసయ్యలు సమిష్టిగా కలిసి గంజాయిని పట్టుకున్నారనీ తెలిపారుఅనంతరం నిందితులను కోర్టుకు రిమాండ్ చేయనున్నట్లు తెలిపారు

## వృద్ధాశ్రమానికి గ్రైండర్ బహుకరణ

మిర్యాలగూడ డిసెంబర్ 5 ప్రభాతవార్త:



మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలో ఉన్న మహర్షి దయానంద సేవా వృద్ధాశ్రమానికి శుక్రవారం ప్రియా గోల్డ్ సంస్థ యజ మాని బుక్క శ్రీనివాస్ మాధవి దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని వెట్ గ్రైండర్ ను బహుకరించారు. కార్యక్రమంలో రాచకొండ విజయలక్ష్మి కర్నాటి లక్ష్మి సర్వేపల్లి శశికళ, వీరవెల్లి శ్రీలత, గెల్లి మహాలక్ష్మి పోలిశెట్టిశ్వరయ్య నిర్మల, కందిబండ రామారావు, కాశి అన్నపూర్ణ, సంకల్ప గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి డిస్ట్రిక్ ఇన్చార్జులు కంది బండ శ్రీనివాస్,డిస్ట్రిక్ ఇంచార్జ్ వీరవెల్లి శ్రీలత, వనిత అధ్యక్షురాలు గరినే జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మూడో విడత చివరి రోజు పోటాపోటీగా నామినేషన్లు

### ర్యాలీలతో పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు

చౌటుప్పల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు మూడవ విడత ఈ నెల 17వ తేదీన జరగనుండగా వాటికి సంబంధించిన నామినేషన్లను వేయడానికి శుక్రవారం చివరి రోజు కావడంతో స్వతంత్ర అభ్యర్థులుగా కూడా పెద్ద ఎత్తున సర్పంచ్ స్థానాలకు వార్డు మెంబర్స్ స్థానాలకు పోటీపడి తమ తమ నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ల దాఖలుకు సాయంత్రం ఐదు గంటల వరకే సమయం నిర్ణయించినప్పటికీ నామినేషన్లు వేయడానికి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలకు పెద్ద ఎత్తున అభ్యర్థులు తరలి రావడంతో సర్పంచ్ అభ్యర్థులకు, వార్డు మెంబర్స్ అభ్యర్థులకు టోకెన్లు జారీ చేశారు. నామినేషన్ల మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 36 మంది, రెండవ రోజు 22 మంది తమ తమ నామినేషన్లు దాఖలు చేయగా చివరి రోజు అభ్యర్థులు పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. నామినేషన్ల దాఖలు కు ఇచ్చిన గడువు ఐదు గంటల వరకు సగం మంది కూడా నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో ముందుగా ఇచ్చిన టోకెన్ నెంబర్ల వారిగా అభ్యర్థులను పిలిచి అధికారులు నామినేషన్లను స్వీకరిస్తున్నారు. నామినేషన్ లు అందరివి స్వీకరించడానికి రాత్రి సుమారు 10 గంటలు దాటవచ్చునని అధికారులు తెలిపారు. కాగా చివరి రోజు అల్లాపురం గ్రామ సర్పంచ్ గా తాజా మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి భార్య కొలను శిల్పా శ్రీనివాస్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా, ఎనగంటి తండా సర్పంచ్ గా కాంగ్రెస్ బలపరిచిన పానుగోతు లచ్చు నాయక్ తదితరులు డి నాగారం సెక్టార్ కేంద్రంలో తమ నామినేషన్లను దాఖలు చేశారు. కొయ్యలగూడెం సర్పంచిగా కాంగ్రెస్ బలపరిచిన గంజి వనజా కృష్ణ స్థానిక సెక్టార్ కేంద్రంలో తమ నామినేషన్ ను దాఖలు చేశారు. అదేవిధంగా ఆరేగూడెం గ్రామ సర్పంచిగా బిజెపి బలపరిచిన మునుగాల స్వప్న మహిపాల్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నెవల్లి ధనలక్ష్మి వెంకట్ రెడ్డి లు వేరువేరుగా పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివెళ్లి పంతంగి సెక్టార్ కేంద్రంలో తమ తమ నామినేషన్ లను దాఖలు చేశారు.



# చివరి రోజు కేంద్రాల వద్ద కోలాహాలం

**మొదటి రెండవ రోజు**

**మందకోడిగా నామినేషన్లు**

**చివరి రోజు**

**ముమ్మరంగా నామినేషన్ లు**

నేరేడుచర్ల డిసెంబర్ 5 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ ఎన్నికలలో చివరి రోజు శుక్రవారం మండలంలోని నామినేషన్ కేంద్రాల వద్ద కోలాహాలం నెలకొంది, మూడు రోజుల నామినేషన్ ల లో బుధ, గురు వారాలలో మంచి రోజులు లేకపోవడం చివరి రోజు శుక్రవారం మంచి రోజు కావడంతో అత్యధిక శాతం చివరి రోజే నామినేషన్లు వేయడంతో నామినేషన్ కేంద్రాల వద్ద కోలాహలం నెలకొన్నది, మండలంలో అధికారులు 19 గ్రామ పంచాయతీలకు, 168 వార్డు సభ్యుల ఎన్నికగాను మండలంలో ఆరు నామినేషన్



కేంద్రాలను ఏర్పాటు చేశారు, దిర్శించర్లలో దిర్శించర్ల లతోపాటు రోళ్లవారిగూడెం, కందుల వారి గూడెం చిల్లేపల్లిలో చిల్లేపల్లి బోడలు దిన్న ,పులగంబండ తండా, బూరుగుల తండా, పత్తేపురంలో ఫతేపురం బక్కయ్య గూడెం లాలా లక్ష్మీ ద్రపురం మేడారం, పెంచికల్ దిన లో పెంచికల్ దిన్న వైకుంటపురం జానలదిన్న, సోమవరంలో సోమవరం కల్లూరు, ముకుందాపురంలో ముకుందాపురం దాచారం ఎల్లారం గ్రామపంచాయతీలు నామినేషన్లు వేసే విధంగా ఏర్పాట్లు చేయగా మొదటి రెండవ రోజులు మందకోడిగా నామినేషన్లు వేయగా చివరి రోజు అన్ని స్థానాలకు పూర్తిస్థాయిలో నామినేషన్లు దాఖలు చేయడంతో కేంద్రాల వద్ద సందడి నెలకొంది, సర్పంచుల వార్డు సభ్యుల నామినేషన్లకు గ్రామస్థాయి మండల స్థాయి అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు తరలి రావడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, ఎంపీ ఓ నాగరాజు, తాహసిల్దార్ సురగి సైదులు ఏర్పాట్లను పర్యవేక్షి స్తుండగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ పెట్రోలింగ్ చేస్తూ గట్టి బందోబస్తు నిర్వహించారు,

# సాయి ఈశ్వర చారి ఆత్మ బలిదాన ఘటన బాధాకరమైనది

**తెలంగాణ బీసీ హక్కుల సాధన**

**సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**ధూళిపాళ ధనుంజయ నాయుడు**

పాలకవీడు,నవంబర్,5, ప్రభాతవార్త

నల్బై రెండు శాతం రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు మోసం చేశాయనే బాధతో నిన్న ఫిర్యాదుగూడలో ఆత్మహత్యాయత్నం చేసిన సాయి ఈశ్వర చారి తమ్ముడి ఘటన నన్ను తీవ్రం గా కలచి వేసిందనిఈ ఘటన పై నా ప్రగాఢ విచారాన్ని వ్యక్తం చేస్తున్నాననీ.మన హక్కుల కోసం పోరాటం చేస్తున్న బీసీ బహుజన యువకులు ఇలాంటి చర్యలకు దిగడం మన సమాజానికి ఎంతో బాధాకరం. అని తెలంగాణ సాధనలో 12 వందల మందికి పైగా బీసీ, బహుజన, వంచిత వర్గాల బిడ్డలు తమ ప్రాణాలు అర్పించారనిఇక చాలు. ఇక నుంచి బలిదానాలు కాదు ,పోరాటమే మార్గమనిమన హక్కులు, మన రిజర్వేషన్లు, మన గౌరవం ఆత్మహత్యలతో రాదని ఐక్యత,స్ఫూర్తి, రాజకీయ చైతన్యంతో మాత్రమే సాధ్యమవుతుంది.నా బీసీ బహుజన బిడ్డలందరికీ నా పిలుపనిఆత్మహత్య మార్గం కాదు పోరాటమే మార్గమనిమన లక్ష్యం



సాధించాలంటే మనం బలంగా, చైతన్యంగా, ఒకటిగా నిలబడాలనిసాయి ఈశ్వర చారి తమ్ముడు త్వరగా కోలుకొని, మునుపటి ధైర్యంతో, కొత్త సంకల్పంతో తిరిగి జీవితంలోకి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాననిఈ సంఘటన మనందరికీ ఒక గట్టి హెచ్చరిక .ఇకపై ఎవరూ ఇలాంటి చర్యలు చేయకండనిమన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందనిఅది మన ఓటు ద్వారా మన ఆత్మగౌరవం ద్వారా, మన పోరాటం ద్వారా నిర్మించబడుతుందనిహిస్సా, ఇజ్జత్,హుకుమత్ ల కోసం అందరం కలిసి పోరాడుదాం.అధిపత్య కులాల దోపిడీకి ఘోరీ కట్టుదామనిమన హక్కుల కోసం మనం వేడుకోవటం కాదు పోరాటం ద్వారా సాధించుకుందమనిఅది మన ప్రాణ త్యాగాల ద్వారా కాదు, మన రాజకీయ సంకల్పం మరియు నిస్వార్థ పోరాటం ద్వారాతెలంగాణ మళ్లీ బలిదానాల గడ్డ కాకూడదని పాలన గౌరవం న్యాయం హక్కుల అడ్డా కావాలనిమనకు మోసం చేసినవారికి ఓటు ద్వారానే సమాధానం చెప్పాలనిమన మహనీయులు పూలే, అంబేద్కర్, కాన్షీరాం చూపిన మార్గంలో నడుద్దామనిమన ఆశయాన్ని సాధిద్దామనిప్రాణం విలువైనది పోతే తిరిగి రాదనిపోరాటం పవిత్రమైనది కానీ ఆత్మబలిదానం దానికి మార్గం కాదని ఆయన అన్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలిస్తున్న అబ్జర్వర్ రవి నాయక్

**అన్ని గ్రామపంచాయితీలలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి**

మేళ్ళచెరువు డిసెంబర్5 ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం ఉత్సాహభరితంగా కొనసాగుతున్న నామినేషన్ల కార్యక్రమాన్ని గ్రామపంచాయితీ ఎన్నికల సూర్యాపేట జిల్లా అబ్జర్వర్ రవినాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయితీలలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని అన్నారు. అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎన్నికల నియమ నిబంధనలను సక్రమంగా పాటించాలన్నారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది శ్రద్ధగా బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో స్థానిక అధికారులు పాల్గొన్నారు.



# కల్లూరు కాంగ్రెస్ పార్టీసర్పంచ్ అభ్యర్థిగా మంజుల నామినేషన్ దాఖలు

నేరడుచర్ల డిసెంబర్ 5 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలంకల్లూరు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చలసాని మంజుల శ్రీనివాసరావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, ఎన్ ఆర్ ఐ చలసాని రాజీవ్, మాజీ వైస్ ఎంపీపీ చలసాని మాధవరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ లు కొడాలి భాస్కర్ రావు, అనంతు శ్రీనివాస్ గౌడ్, కల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుడిగే వెంకటేశ్వర్లు గౌడ్, కర్ణాకర్ రావు, మేకపోతుల నాగరాజు, బుడిగే రోశయ్య, చామకూరి వినోద్, అనంత వెంకన్న, గుడుగుంట్ల వెంకటేశ్వర్లు, మేకపోతుల పిచ్చయ్య, మట్టయ్య, ప్రేమ్ కుమార్, హరికృష్ణ,అశోక్, సతీష్, హుస్సేన్, శ్యామ్ కుమార్, ప్రవీణ్, జగన్, పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

హుజూర్ నగర్ వార్త

# ఫ్లయింగ్ స్కాట్ టీం ముమ్మర తనిఖీలు

నేరేడుచర్ల డిసెంబర్ 5 ప్రభాతవార్త



గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఫ్లయింగ్ స్కాట్ టీం ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు, సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల లో ఓటర్లకు డబ్బు మద్యం విలువైన వస్తువులు పంపిణీ చేసి ఓటర్లను మభ్యపెట్టకుండా వీటిని రవాణా చేసే వాహనాలను ఫ్లయింగ్ స్కాట్ టీం మండలంలో ముమ్మరంగా ఆకస్మికంగా తనిఖీలు చేస్తున్నారు, టీం లీడర్ చంద్రమ్మ,.ఎస్ఐ సురేందర్, కానిస్టేబుల్ లు వెంకన్న, లింగయ్యలు శుక్రవారం నల్లగొండ సూర్యాపేట జిల్లాల సరిహద్దు ప్రాంతమైన మండలంలోని చిల్లేపల్లి చెక్ పోస్ట్ వద్ద తోపాటు ఇతర ప్రాంతాల లో తనిఖీలు నిర్వహించారు

# ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

మేళ్ళచెరువు డిసెంబర్5 ప్రభాతవార్త:

స్థానిక శ్రీదుర్గాదేవి, శ్రీగోధా, భూలీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి, ప్రియా నగర్కాలనీలోగలశ్రీకోదండరామస్వామి ఆలయాలలో శుక్రవారం సందర్భముగా అమ్మవార్లకు సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు, కోర్ల పౌర్ణమి అభిషేకములు, ప్రత్యేక పూజలు శాస్త్రోక్తముగా జరిగాయి. కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, భానుకిరణ్ శర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నళ్ళన్నక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజ్ వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవనకుమారాచార్యులు మరియు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నామినేషన్ల కోసం బారులు తీరిన అభ్యర్థులు

**ఉత్సాహభరితంగా కొనసాగుతున్న నామినేషన్లు**

మేళ్ళచెరువుడిసెంబర్ 05ప్రభాతవార్త:

మండలంలోని ఎన్నికల నామినేషన్ కేంద్రాలలో శుక్రవారం 16 గ్రామపంచాయితీల నామినేషన్ల కార్యక్రమము ఉత్సాహభరితంగా కొనసాగుతున్నది. ముఖ్యంగా మండల కేంద్రమైన మేళ్ళచెర్వులో సాయంత్రం 5 గంటలకు కూడా నామినేషన్లు వేసే అభ్యర్థులు భారీస్థాయిలో క్యూ లైన్లో నిల్చున్నారు. నేటితో నామినేషన్లు వేసే కార్యక్రమము ముగుస్తున్నందున అధిక సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు సిద్ధమై నామినేషన్ల కేంద్రాలకు చేరారు. చీకటి పడిన తర్వాత కూడా నామినేషన్ల కేంద్రాలలో అభ్యర్థుల రద్దీ అధికంగా ఉన్నది.



# 108 అంబులెన్స్‌లో నిండు గర్భిణీకి సుఖ ప్రసవం

### సమయస్ఫూర్తి ప్రదర్శించిన 108 సిబ్బంది



**ఆలేరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:** ఆలేరు పట్టణ ప్రాంతానికి చెందిన నిండు గర్భిణీ సరితకు అకస్మాత్తుగా పురిటినొప్పులు మొదలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా, హుటాహుటిన అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది అప్రమత్తంగా స్పందించారు. ఆలేరు నుంచి భువనగిరి వైపు ప్రయాణిస్తున్న సమయంలోనే పరిస్థితి అత్యవసరంగా మారడంతో, అంబులెన్స్‌లోనే ప్రసవం చేయాల్సి వచ్చింది. ఈ సందర్భంగా శిశువు మెడకు బొడ్డుతాడు చుట్టుకుని ఉండటంతో ప్రమాద పరిస్థితి నెలకొన్నా, 108 ఈ ఎం టీ వెంకటేష్, పైలట్ మహేందర్ రెడ్డి సమయ స్ఫూర్తితో, నైపుణ్యంతో వ్యవహరించి సుఖ ప్రసవం జరిపారు. ఇది సరితకు మూడో ప్రసవం కాగా, ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డలు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని 108 సిబ్బంది తెలిపారు. అనంతరం మెరుగైన ప్రథమ చికిత్స అందించేందుకు వారిని భువనగిరి జిల్లా ఆసుపత్రికి తరలించారు. పేషెంట్ బంధువులు అత్యవసర సమయంలో అద్భుతంగా సేవలందించిన ఈ ఎం టీ వెంకటేష్, పైలట్ మహేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సేవాభావాన్ని అభినందించారు

# అన్ని గ్రామపంచాయతీలు బి ఆర్ ఎస్ కైవసం చేసుకుంటుంది

### మాజీ డి సి సి బి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**మోటకొండూర్ డిసెంబర్ 05, ప్రభాతవార్త:** ఆలేరు నియోజకవర్గంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నిక లలో అన్ని గ్రామపంచాయ తీలు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుం టుందని మాజీ డి సి సి బి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు ఆయన శుక్రవారం మండల కేం ద్రంలో ఎన్నికల నూతన కార్యాల యాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఏ విధంగా ముందుకు పోవాలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేసి మోటకొండూరు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వడ్డేబోయిన శ్రీలత నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి మల్లేష్ యాదవ్ సస్పెన్షన్

మోటకొండూర్, డిసెంబర్ 05, ప్రభాతవార్త:

మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిరబోయిన మల్లేష్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ నుండి 7 సంవత్సరాల పాటు టీ పీ సీ సీ ఆదేశాల మేరకు సస్పెన్షన్ చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ ప్రకటించారు. ఆయన శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ సిరబోయిన మల్లేష్ యాదవ్ గతంలో కూడ కాంగ్రేస్ పార్టీ లో కొనసాగుతూ అంతర్గంతంగా బి ఆర్ ఎస్ పార్టీ కి సహకరించి కాంగ్రేస్ పార్టీ అభ్యర్థుల ఓటమీకి కారకులవ్వడమే కాకుండా ప్రస్తుత సర్పంచ్ ఎన్నికలలో కూడ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థికి బహటంగా సహకరిస్తున్నారనే నెపంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం నిర్ణయం తీసుకు న్నారని గంగాపురం మల్లేష్ తెలిపారు. మండలంలోని ఏ గ్రామంలో నైన పార్టీ అభ్యర్థులకు కాకుండా ఇతర పార్టీ అభ్యర్థులకు సహకరించేవారిని కూడ పార్టీ సస్పెన్షన్ చేస్తుందని గంగాపురం మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కొంతం మోహన్ రెడ్డి, ఇల్లందుల మల్లేష్, బుగ్గ కొముర య్య, కంకల ఎలేందర్, రేగు శ్రీనివా స్, జూకంటి మధు, భూమండ్ల అశోక్, ఆలేటి ఉమేష్, బుగ్గ మహేష్, బాల్ద సిద్ధులు, జల్తారు రాజు తదితరులు పాల్గొన్నారు.



# కొలనుపాకలో ఓటర్ అవగాహనా ర్యాలీ

ఆలేరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త




ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఓటర్ అవగాహనా, చైతన్య కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘ సభ్యులు, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వ హించారు. ప్రజల్లో ఓటు హక్కు ప్రాధాన్యంపై అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో జడ్పీ సీఈఓ శోభారాణి పాల్గొని మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కోసం మంచినేతలను సర్పంచ్, వార్డ్ మెంబర్లను, ఎన్నుకోవడం అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. మన గ్రామ భవిష్యత్తు కోసం ఓటు హక్కు అమూల్యం. ఎవరు ఎలాంటి ప్రలోభాలు డబ్బు, మద్యం, బహుమతులు, ఇచ్చినా వాటికి లోనుకాకుండా, మంచి నాయకులను ఎన్నుకొనేందుకు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలి, కోరారు. అనంతరం మహిళలందరికీ మేము తప్పక ఓటు వేస్తాం అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో డీపీఎం బాలరాజు, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్, ఏ ఈ ఆర్ డబ్ల్యూ ఎస్ సుప్రియ, ఏపీఎం సత్యనారాయణ, పంచాయతీ సెక్రటరీ భాస్కర్, ఏ ఈ ఓ శివ, హెచ్ ఎం వేణుగోపాల్, సీసీ లు సరస్వతి, శివకుమార్, వి ఓ ఏ మహిళా సంఘ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోటకొండూర్ సర్పంచ్‌గా భూమండ్ల జయమ్మ నామినేషన్ దాఖలు

మోటకొండూర్, డిసెంబర్ 05, ప్రభాతవార్త:



మోటకొండూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా మండల కేంద్రంలో కార్యకర్తలు, నాయకుల తో కలిసి డప్పు చప్పులతో కోలాటా లతో భారీ ర్యాలీగా గ్రామపంచా యతీ కార్యాలయానికి వెళ్లి ఎన్ని కల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థులకు ప్రచార అస్త్రాలని ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించ డానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట వార్త

# గ్రామపంచాయతీ సర్పంచ్‌గా సిపిఐ అభ్యర్థిని గెలిపించాలి,

### సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి.



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 05,ప్రభాతవార్త:** గ్రామ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఈరోజు యాదగిరిగుట్ట మండలం మల్లిగూడెం గ్రామం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ మల్లిగూడ అభివృద్ధి కొరకు ప్రజా సంక్షేమం కొరకు సిపిఐ అభ్యర్థి స్వప్న జగన్ ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఇల్లు లేని నిరుపేదల ఇండ్ల స్థలాల కొరకు గ్రామ అభివృద్ధి ఏకైకి లక్ష్యంగా పనిచేస్తానని స్వప్నజగన్ ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, హరిచంద్ర, పెరబోయిన మహేందర్ యాదగిరిగుట్ట మున్సిపల్ సెక్రెటరీ బబ్బూరి శ్రీధర్, శాఖ కార్యదర్శి స్వామి లక్ష్మి, కిష్టమ్మ, తదితరులు పాల్గొన్నారు

# రైతాంగ కమ్యూనిస్టు పోరుబిడ్డ కటకం అంజన్న

### సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ, జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్



**రాజాపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త** వీరోచితంగా పోరాడి వీరమరణం పొందిన కామ్రేడ్ కటకం అంజన్న అమరత్వానికి 45 సంవత్సరాలు నిండాయని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు. రాజా పేట మండలం రఘునాథ పురం ఇలాఖాలోని కామ్రేడ్ కటకం అంజన్న స్మారక స్థూపం వద్ద అంజన్న 45 వ వర్ధంతి సభ శుక్రవారం సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ గ్రామ నాయకులు కామ్రేడ్ ఉచ్చుంతల మల్లేష్ జెండాను ఎగురవేశాడు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, జిల్లా నాయకులు అన్ రెడ్డి బాల్ రెడ్డి, వగ్గు మల్లయ్య, ఎర్ర మల్లేష్, కొంగరి సాయిరాం, గడ్డం మంకయ్య, మార్క నారాయణ, ఇంజ శ్రీను, గడ్డం యాదగిరి, బరిగె రాములు, పాకాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ పేపర్లను పరిశీలించిన అదనపు కలెక్టర్.

రాజాపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త : గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్, వార్డు మెంబర్స్ సంబంధించి బ్యాలెట్ పేపర్స్ వెరిఫికేషన్ అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి పరిశీలించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే నాగవేణి సమక్షంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులతో వెరిఫికేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఆవుల కిషన్, మండల విద్యాధికారి చందా రమేష్, పర్యవేక్షకులు ఏ. ఇన్నారెడ్డి, కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ బరిలో నిలిచిన అభ్యర్థులకు అవగాహన

**సూర్యాపేట, డిసెంబర్05, ప్రభాతవార్త:**
మొదటి విడతలో గ్రామపంచాయితీ ఎన్నికలు జరగనున్న సూర్యాపేట మండల పరిధి గ్రామపంచాయతీ ఎన్నికల గ్రామాలలో సర్పంచి, వార్డు అభ్యర్థులు ఖరారు కావడం జరిగింది, ఈ సందర్భంగా కరారైన అభ్యర్థులకు సూర్యాపేట మండల పరిషత్ కార్యాలయం నందు ఎన్నికల నియమావళి పట్ల, ఖర్చుల నిర్వహణ, ప్రచారము, సమయపాలన అంశాలపై శుక్రవారం రోజున అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సమావేశం నందు ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు సూచనలు, నియమ నిబంధనలతో కూడిన పుస్తకాన్ని అందించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎన్నికల పరశీలకులు రవి, జిల్లా ఎస్పీ నర్సింహా సూర్యాపేట డివిజన్ ఆర్డిఓ వేణుమాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ బరిలో నిలిచిన అభ్యర్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని తప్పులు జరగకుండా చూసుకోవాలని సూచించారు, ఎన్నికల నియమాలు పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. ఫలితాలు అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేవని ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని సూచించారు. బాణాసంచా పేల్చడం, డిజె లు ఉపయోగించడం నిషిద్ధమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ ఆర్డిఓ వేణుమాధవ్, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట ఎమ్మార్వో కృష్ణయ్య, ఎంపీడీవో, రూరల్ ఎస్సై బాలు నాయక్, మండలాధికారులు, ఎన్నికల విధుల సిబ్బంది ఉన్నారు,

# గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి



**తుంగతుర్తి, డిసెంబర్ 05 (ప్రభాత వార్త):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో మార్పు కోసం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్అభ్యర్థులకు ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోతు సుధాకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సింగారం తండాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ముందుగా ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి సింగారం తండా అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని పార్టీ నాయకులు, వార్డు సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలుసుకొని తమ ఓటు గుర్తులను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. జిల్లా మంత్రులు.ఉత్తంకుమార్ రెడ్డి. కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గారి సహకారంతో తం ప్రజలు నన్నుఆశీర్వదిస్తే గ్రామంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్ సౌకర్యం సింగారం తండాసులన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామ సమస్యలు పరిష్కారం కొరకు పనిచేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంగోతు సోమ్లా నాయక్, ధరవత్ రవి, గూగులోతు శ్రీకాంత్, నరేష్, వార్డు సభ్యులు నిర్మల, కిరణ్, చిరంజీవి, పద్మ, యూస్ఫ్, రమేష్, భాస్కర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తాటిపాములలో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రచారంలో ముందంజ



**తిరుమలగిరి డిసెంబర్ 5 ప్రభాతవార్త**
తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఐల ఉపేందర్, వార్డు మెంబర్లు గ్రామంలోని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రచారంలో ముందంజలో ఉన్నారు ఇప్పటికే గ్రామంలో అన్ని వార్డులలో ప్రచారం మొదలుపెట్టి దాదాపుగా తండాలు ఎస్సీ కాలనీ గ్రామాలలో ప్రచారంలో దూసుకెళ్తూ ముందంజలో ఉన్నారు తాటిపాముల గ్రామంలో గతంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఉన్నప్పుడు తాటిపాములకు చేసిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో తాటిపాములకు చేసింది ఏముందని నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చారు అనునిత్యం ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరుతూ ఉండాలని ఆయన అన్నారు గత 20 సంవత్సరాలు నుండి మీ మధ్యనే ఉంటూ మీకు సేవ చేసే అవకాశం వచ్చిందని నన్ను ఆశీర్వదించి గెలిపించగలరని ఆయన అభిమానులు నాయకులను గ్రామ ప్రజలను కోరుతున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా. గ్రామ ప్రజలందరూ ఆశీర్వదించి ఓట్లువేసి గెలిపించాలని వేడుకున్నారు. ప్రజా సేవకుడిగా ప్రజా సమస్యలు తెలిసిన వాడిని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఆపదలో ఆదుకుంటూ సమస్యలను పరి ష్కరిస్తామన్నారు. ఉంగరం గుర్తు మీద ఓటు వేసి మీ బిడ్డగా దీవించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు కారుపోతుల అంజయ్య దయ యాదవ్ కొర్నె ప్రవీణ్, గ్రామశాఖ అధ్య క్షులు కోటగిరి నరేష్, ఎర్ర శ్రీను, నాయిని మల్లయ్య, దయా యాదవ్, నాయిని ఉపేందర్, భూపతి కొమురయ్య, యా మగాని అవిలయ్య, పెరుమాండ్ల పురుషోత్తం, వంగూరి లింగయ్య, స్వామి, ప్రేమ్ కుమార్, సరిత, యాకన్న, అంజి, అనిత, రామ్, సాగర్, రాములు, మహేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# .ఓటును అమ్మొద్దు అభివృద్ధిని మరవద్దు.



**.నూతనకల్.. డిసెంబర్ 05 ప్రభాతవార్త.**
.మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా కళాబృందం చే త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కళాజాత నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ ఓటర్లు మద్యం, మాంసానికి అమ్ముడుపోయి ఓటును అమ్ముకోకూడదని,నిజాయితీగా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును యువతి,యువకులు వినియోగించుకోవలనీ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా,గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే అర్హుడైన అభ్యర్థిని ఎన్నుకొని గ్రామ అభివృద్ధి కోసం ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత,రీజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, గంట బిక్షపతి,గడ్డం ఉదయ్, పల్లెల రాము,మాగి శంకర్,పాక ఉపేందర్,మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి కృ. ములకలపల్లి మల్లమ్మ,సిరిపంగి రాధ,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లంతా ఏకమై బీసీలను గెలిపించండి

**వలిగొండ డిసెంబర్ 5 ప్రభాతవార్త:**



బీసీలంతా ఏకమై బీసీలను గెలిపించుకోండి అని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల బీసీలంతా ఏకమై బీసీలను గెలిపించుకోండి అని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి బీసీలకు పిలుపునిచ్చారు. శుక్రవారం వలిగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తున్నామని చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే మాత్రం తన సొంత గ్రామంలో బీసీలను పక్కనపెట్టి ఆయన కుటుంబ సభ్యులకు టిక్కెట్ ఇచ్చి సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటివరకు బీసీలకే సర్పంచ్ అభ్యర్థిని నిలబెడతానని చెప్పి తీరా ఎలక్షన్ సమయంలో కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించి బీసీలను మోసం చేశాడని విమర్శించారు. వలిగొండ పట్టణ ప్రజలు,బీసీలు అంత ఏకమై తగిన బుద్ధి చెప్పాలని పట్టణ ప్రజలకుతగిన బుద్ధి చెప్పాలని పట్టణ ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగిలి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన వలిగొండ సర్పంచ్ అభ్యర్థి పలుసం రమేష్, రాష్ట్ర నాయకులు పైళ్ల రాజా వర్ధన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# భవన నిర్మాణ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**తిరుమలగిరి డిసెంబరు 5 ప్రభాతవార్త**
తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో తాపే మేస్త్రి మేడిద జీవయ్య అనారోగ్యంతో మరణించడం తో గుండెపూరి భవన నిర్మాణ కార్మిక సంఘం (మేస్త్రీ యూనియన్) తరపున 5000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమం భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు పాక మల్లేష్, బలిక వీరయ్య, కొమ్ము ఎల్లయ్య, బండారి రామ్మూర్తి, మహేష్, జానీ, వీరయ్య, రమేష్, సంగటి వెంకన్న లగవత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన



**తిరుమలగిరి డిసెంబర్ 5 ప్రభాతవార్త**
విద్యార్థులకు స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో జడ్పీహెచ్ఎస్ గుండెపురి ఉపాధ్యాయ బృందం శుక్రవారం రోజు తమ పాఠశాలలోని విద్యార్థులకు విద్యార్థి సంఘ నాయకుని ఎన్నికలు అనే పేరుతో మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థుల నుండి నలుగురు అభ్యర్థులను ఎన్నికల్లో పోటీగా నిలిపి వారికి గుర్తులు కేటాయించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ఏ విధంగా నిర్వహిస్తారో అలాగే నిర్వహించారు. రెండు రోజుల ముందుగా నోటిఫికేషన్ జారీ చేసి, నామినేషన్లు స్వీకరించారు. ఉపసంహరణకు ఒక రోజు గడువు ఇచ్చి శుక్రవారం ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారి ఆర్వో స్టేజ్ టు ఆఫీసర్, ప్రిసైడింగ్ ఆఫీసర్ పిఓ అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ ఏపీఓ ఎన్నికల ఏజెంట్ మరియు మిగతా సిబ్బంది గా విధులు నిర్వహించిన వారంతా విద్యార్థులే. విద్యార్థులకు ఓటు హక్కు రాకముందే ఇలాంటి మాక్ పోలింగ్ లో పాల్గొనడం వలన ఓటు ఏ విధంగా వేయాలి, ఎన్నికలు ఎలా జరుగుతాయి. వంటి విషయాలు విద్యార్థులకు అవగతమయ్యాయి. అదే విధంగా గ్రామాల్లో జరగనున్నటువంటి ఎన్నికల్లో డబ్బులు తీసుకోకుండా ఓటు వేయాలని, గ్రామాభివృద్ధి చేసేవారిని ఎన్నికల్లో ఎన్నుకోవాలని వారికే మీ తల్లిదండ్రులతో ఓటు వేయించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామారావు, వినోద, శివ, నాగరాజు, సృజన, స్వరూప పాల్గొన్నారు.

# ఖాళీ పోస్టులను భర్తీ చేసి రెగ్యులర్ చేయాలి

**నాగారం డిసెంబర్ 5 ప్రభాత వార్త.**



కార్మిక సంక్షేమ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి రెగ్యులర్ చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అనంతల మల్లయ్య డిమాండ్ చేశారు శుక్రవారం మండల పరిధిలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హరి కిషోర్ శర్మ కి వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ కార్మిక సంక్షేమ విభాగంలో శాశ్వత అధికారులు లేక భవన నిర్మాణ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇంచార్జ్ అధికారులు ఉండడం వలన ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునే వీలు సౌకర్యంగా లేకపోవడం వలన తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే శాశ్వత అధికారులను నియమించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లెపాక సోమయ్య ప్రధాన కార్యదర్శి వంగాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల, ఉపాధ్యాయుల సంతాపం

**నడిగూడెం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

:విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు అట్టూరి సత్యనారాయణ రెడ్డి సంతాప సభ శుక్రవారం స్వగ్రామం కోడిపుంజుల గూడెం లో జరిగింది. పూర్వ విద్యార్థులు తమ గురువు సేవలను గుర్తు చేసుకుని, నివాళులర్పించారు. ఆయన శిష్యులైన కేఆర్ కళాశాల తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి యల్ బాలాజీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి అంజయ్య, రిటైర్డ్ లెక్చరర్ జి చిన్న సోమయ్య, చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ ఏ కరుణాకర్ రెడ్డి,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గజ్జి జగన్మోహన్రావు, మండవ వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ ఏనుగుల వీరాంజనేయులు, నడిగూడెం మండలం సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు గురు లింగం, పందిరి వెంకటరెడ్డి, మన్నెం నిరంజన్ రెడ్డి,



ఎం నరసింహారావు, ఉపాధ్యాయులు యలగొండ శ్రీనివాస్, కిషోర్,రిటైర్డ్ విఆర్ఓ డి సిరిపురం గ్రామ నాయకులు వెంపటి రామారావు,కాసాని వెంకటేశ్వర్లు, పసుపులేటి జనార్ధన్, వట్టికూటి చలపతి, కస్తూరి లక్ష్మయ్య, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో విలువైన సేవలను అందించారని ఆయన ఆశయాలు ఆదర్శం కావాలన్నారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దటంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.

## జాన్ పహాడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కెళవాత్ కవిత కిరణ్ నామినేషన్

**పాలకవీడు,నవంబర్,5, ప్రభాతవార్త**



పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కేళావత్ కవిత కిరణ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యన్ వి సుబ్బారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర

**నడిగూడెం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

:సిపిఎం నాయకులు , తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు మల్లు వెంకట నరసింహారెడ్డి వర్ధంతిని మండలంలోని బృందావనపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారని ఆయన ఆశయాలను సాధించాలన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు.మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, శాఖ కార్యదర్శి ముసుకు వీరస్వామి ,జమ్మి ఎల్లయ్య, నోసిన అంజి ,ఖమ్మం పాటి



నాగరాజు, బొడ్డు నగేష్ ,ఖమ్మంపాటి వెంకన్న, పార్టీ సభ్యులు మహిళా సంఘ సభ్యులు మామిడి జయమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొని విప్లవ జోహార్లు అర్పించినారు.

## డిసిసి అధ్యక్షుడు కైలాష్ నేతకు సన్మానం



**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 5, ప్రభాత వార్త :**

నల్లగొండ జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) అధ్యక్షుడిగా నియమించబడిన పద్మశాలి సంఘం, ఉస్మానియా యూనివర్సిటీ జే ఏసీ యువనాయకుడు,పున్నా కైలాస్ నేత ను హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పలువురు పద్మశాలి సంఘం నాయకులు శుక్రవారం నల్లగొండలోని ఆయన నివాసంలో కలిసి పూలమాలలు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మం లో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి గంజి శివ, కోశా ధికారి నామని చంద్రశేఖర్, ఉపా ధ్యక్షులు దీకొండ వెంకటేశ్వర్లు, నాయకులు గుర్రం శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించిన సిపిఎం

**నడిగూడెం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

:మండల కేంద్రమైన నడిగూడెంలో శుక్రవారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. సిపిఎం నాయకులు కూడా హాజరయ్యారు. నడిగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు సిపిఎం నాయకులు ప్రకటించారు. సిపిఎం నాయకులు అనంతుల కృష్ణయ్య, బీరవల్లి సీతారాం రెడ్డి, సుధాకర్ రెడ్డి, లతీఫ్ బాబు తదితరులు పాల్గొని కాంగ్రెస్కు మద్దతు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, సీనియర్ నాయకులు పందిరి వెంకటరెడ్డి మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అంతా ఐక్యంగా కృషి చేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో నాయకులు ఏపూరి సుధీర్, గుండు శ్రీనివాస్, విజయ రామారావు, పల్లపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నారు మడికి గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి మందు పిచికారి



**మునగాల, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

:పచ్చని నారు మడికి గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి మందు పిచికారి చేసిన సంఘటన మండల పరిధిలోని నేలమర్రి లో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన బట్టుపల్లి సీతారాములు 15 ఎకరాల నారుమడి నారు ఎతకు వచ్చే సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి మందు పిచికారి చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. పొలం దుక్కి దున్ని నాటు వేసేందుకు సిద్ధం చేసుకున్న నేపథ్యంలో ఈ సంఘటన జరిగిందన్నారు. నారుమడి నష్టపరిచిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. తనకు న్యాయం చేయాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

## మీసేవ కేంద్రంపై మీసేవ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

**కోదాడ, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**



పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద గల మీసేవ తహసిల్దార్ కార్యాలయం వద్ద గలకేంద్రాన్ని బుధవారం ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ (మీసేవ) కమిషనర్ టి. రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సేవల నిర్వహణ, రుసుముల వసూళ్లు, టోకెన్ విధానం, డిజిటల్ రికార్డులు తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.తనిఖీలో భాగంగా కమిషనర్ కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న సేవలను వివరంగా ఆరా తీశారు. రిజిస్టర్ పరిశీలన, లాగిన్ రిపోర్టులు, పని వేళల్లో పారదర్శకత, వేగవంతమైన సేవలపై ఆయన సిబ్బందిని ప్రశ్నించారు.సర్వీస్‌లను సమయానికి అందిస్తున్న తీరు, ప్రజలతో స్టాఫ్ ప్రవర్తన, పని తీరు చూసి కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. నియమనిబంధనలు పాటిస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందిస్తున్న మీసేవ కేంద్రాలు రాష్ట్రానికి ఆదర్శం. ఇక్కడి టీమ్ పనితీరును అభినందించాలన్నారు.కమిషనర్ తనిఖీ చేస్తున్న సమయంలో ప్రజలు కూడా పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను వివరించారు. కొద్ది నిమిషాలు వారితో మాట్లాడి, అవసరమైన దిశలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.కోదాడలో మీసేవ సేవలు మరింత మెరుగుపడతాయన్న నమ్మకంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట కోదాడ ఆర్డిఓ సిహెచ్. సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, ఈడియం గఫూర్ అహ్మద్, డిస్టిక్ మేనేజర్ సైదా నాయక్, మీసేవ నిర్వాహకుడు కొదుమూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మఠంపల్లి నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్

**మఠంపల్లి డిసెంబర్ 05 ప్రభాతవార్త.**

మఠంపల్లి క్లస్టర్లో మఠంపల్లి, గుండ్లపల్లి, రఘునాథపాలెం, చౌటపల్లి, బక్క మంతుల గూడెం గ్రామాలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ శుక్రవారం పరిశీలించారు. సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ కేంద్రం వద్ద క్యూలైన్లలో ఉన్న ప్రతి ఒక్కరికి టోకెన్సు జారీ చేసి నామినేషన్లు స్వీకరించాలని అధికారులు ఆదేశించారు అభ్యర్థులందరూ అధికారులకు సిబ్బందికి సహకరించాలని కోరారు నామినేషన్లు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నామినేషన్ ప్రక్రియ కొనసాగాలన్నారు క్యూలైన్లలో ఎక్కువ మంది ఉంటే మరో కౌంటర్ ఏర్పాటు చేసి నామినేషన్లు స్వీకరించాలని అధికారులు ఆదేశించారు అప్పటివరకు అభ్యర్థులు ఇబ్బంది పడకుండా కూర్చునేందుకు కుర్చీలు త్రాగునీరు లాంటి మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు తెలిపారు.



కలెక్టర్ వెంట ఆర్డిఓ శ్రీనివాసులు తాసిల్దార్ మంగ ఎంపీడీవో జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## వార్డు సభ్యులుగా జయరాం నాయక్ ఏకగ్రీవ ఎన్నిక

**గరిడేపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని తాళ్ల మల్కాపురం గ్రామపంచాయతీ పదవ వార్డ్ సభ్యులుగా బానోతు జయరాం నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రేగులగడ్డ తండా గ్రామానికి చెందిన బానోతు జయరాం నాయక్ పదవ వార్డు సభ్యునిగా సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ జయరాం నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల ప్రక్రియ చివరి రోజు అయిన శుక్రవారం సాయంత్రం సమయం ముగిసే వరకు ఒకే నామినేషన్ రావడం, మరో నామినేషన్ ఎవరు దాఖలు చేయకపోవడంతో జయరాం నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఏర్పడింది. మండల వ్యాప్తంగా 33 గ్రామ పంచాయతీలు ఉండగా ఒకే ఒక వార్డు సభ్యులు ఏకగ్రీవం కావడం విశేషం. ఈ విషయాన్ని ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది

## బస్సు ఢీకొని మహిళ మృతి

**ఇల్లందు టౌన్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:**



పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఓ ప్రైవేటు బస్సు ఢీకొని మహిళ మృతి చెందిన శుక్రవారం రాత్రి జరిగింది. మండలంలోని సిఎస్పీ బస్తీకి చెందిన రహీముద్దీన్ సుహాన దంపతుల కుమార్తె జాస్మిన్ జ్వరం రావడంతో ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేర్పించారు. వారి కుమార్తెకు చపాతీలు తీసుకొచ్చేందుకు ఇంటికి వెళ్లి ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో ప్రైవేటు బస్సు క్రిందపడి ఎండి సుహానా (40) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల పరిశీలకురాలు లక్ష్మి



**కొండమల్లేపల్లి, 5డిసెంబర్, ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండలం కేశ్యతండా గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన క్లస్టర్ కేంద్రాన్ని రాష్ట్ర ఎన్నికల పరిశీలకురాలు కొర్ర లక్ష్మి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె నామినేషన్ ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేటందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలని అన్నారు. ఆమె వెంట ఆర్డీవో రమణారెడ్డి, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

## యువతకు ఆదర్శం కేసీఆర్ స్వరాష్ట్ర పోరాటం

### ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు

### కేసీఆర్ పోరాటం నేటి తరం విద్యార్థులకు తెలియజేయాలి

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్



**డిసెంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఉద్యమ నేత, స్వరాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ చరిత్ర, త్యాగాలు, ఉద్యమ కారుల పోరాటాన్ని నేటి తరానికి, విద్యార్థులకు, రానున్న తరానికి తెలిపేందుకే దీక్షా దివస్ కార్యక్రమాన్ని 11 రోజుల పాటు నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగా నేడు 05122025 శుక్రవారం రోజున బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు హాజరు అయ్యారు. వందలాది మంది విద్యార్థులు వ్యాస రచన పోటీల్లో పాల్గొన్నారు. కాగా బీఆర్ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ అధ్యక్షతన వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు గారు మాట్లాడుతూ నేటి తరానికి తెలంగాణ ప్రాంతం చరిత్ర, వెనుకబాటు, 60 ఏండ్ల అణచివేత, 14 ఏండ్ల కేసీఆర్ స్వరాష్ట్ర పోరాటం, 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలన, సంక్షేమం, అభివృద్ధిని వివరించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. కేసీఆర్ గారి స్వరాష్ట్ర తెలంగాణ ఉద్యమ చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాల్సిన అవసరం ఉంది. కేసీఆర్ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా 11 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణను సాధించారు. తెలంగాణ ఎవరో ఇస్తే వచ్చింది కాదు...వారి ప్రాణ త్యాగాలే నేటి స్వరాష్ట్రం, విద్యార్థులు, కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక ఉద్యమానికి అండగా నిలిచారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నేటి విద్యార్థులకు కేసీఆర్ పోరాటం, ఉద్యమ నేపథ్యం, తెలంగాణ అభివృద్ధిని తెలిపేందుకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం అభినందనీయం, 2009 నవంబర్ 29న కేసీఆర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. నాటి పోరాట దీక్షను స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఏడాది 11 రోజుల పాటు దీక్షా దివస్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది అని అన్నారు. కార్యక్రమంలో కేయూ విద్యార్థి జేఏసీ ఛైర్మన్ కత్తెరపెల్లి దామోదర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, హనుమకొండ జిల్లా కో ఆర్డినేటర్ గండ్రకోట రాకేష్ యాదవ్, బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులు గొల్లపెల్లి వీరస్వామి, పస్తం అనిల్ కుమార్, కోరపెల్లి రాజేష్, రాసూరి రాజేష్, స్నేహిత్, భార్గవ్, పవన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తిస్గఢ్లో ఆదివాసులపై లాటి చార్జ్ చేయడం హేయమైన చర్య

**ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**




హన్మకొండ లోని అశోక జంక్షన్ లో పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో చతిస్గడ్ లోని అస్ దేవ్ అడవుల్లో అడవులను నాశనం చేస్తూ బొగ్గు త్రవ్వకాలకు నిరసనగా ఆదివాసులు వేల సంఖ్యలో ర్యాలీ తీసిన వారిపై పోలీసులు లాఠీ చార్జీ చేయడన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిడిఎస్యు విద్యార్థి నాయకులు నిఖిల్, వెంకట్, అజయ్, ఈశ్వర్, ప్రణయ్, పవన్, రవితేజ ను హన్మకొండ పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్ లు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్నటువంటి ఆదివాసి బిడ్డలపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమని. ఆదివాసీ రక్షణ గా ఉన్నటువంటి రాజ్యాంగబద్ధమైన షెడ్యూల్ 5 ను 6 ను 1/70, పెస చట్టాన్ని అమలు పరచకుండా క్నేద్రం లోని బిజెపి సర్కార్ తుంగలో తొక్కుతూ ఈ దేశ పౌరులకు చెందవలసిన అడవులు, ఖనిజ సంపదను అంబానీ, అదని, టాటా, వేదంత్, జిందల్ నేషనల్ మల్టీ నేషనల్ కార్పొరేట్లకు కంపెనీలకు అప్పచెప్పుతూ ఆదివాసుల జీవన ఆధారమైనటువంటి అడవిని నాశనం చేస్తూ పర్యావరణాన్ని కాలుష్యంపరుస్తూ దేశ సంపద అంతా దేశంలో పదుల సంఖ్యలో ఉన్నటువంటి కార్పొరేట్ కంపెనీలకే అప్పచెబుతున్నారని వారు విమర్శించారు. క్నేద్రంలోని బీజేపీ సర్కార్ ఆదివాసి పతనానికి కోరుకుంటున్నారని ఈ తవ్వకాలను తక్షణమే ఆపివేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో ఓటును అభ్యరిస్తున్న బాలసాని సురేష్



**డిసెంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: సవరంగల్ న్యాయస్థానం ప్రాంగణంలో బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మొదటి ప్రాధాన్యత ఓటును తనకే వేయాలని బాలసాని సురేష్ గౌడ్ న్యాయవాదులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ మెంబర్ అభ్యర్థి బాలసాని సురేష్ గౌడ్ కు అడ్వకేటు మిత్రులుసాదర స్వాగతం పలికి ఎన్నికల ప్రచారానికి సానుకులంగా స్పందిస్తూ న్యాయవాదులు సమస్యలను ప్రాస్తవిస్తూ , పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో బాగంగా కలిసిన న్యాయవాదులు తమ మద్దతును ప్రకటించడం జరిగింది. కార్యక్రమంలో మాజీ వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, జయాకర్, అంజయ్య గౌడ్, సి ఎచ్. రాజేంద్ర ప్రసాద్, వలస సుదీర్, సాంబాశివరాజు గౌడ్, ముసిపట్ల శ్రీ ధర్ గౌడ్, కూనూర్ రంజిత్ గౌడ్, రమాకాంత్, జై పాల్, భద్రయ్య , శ్రీనివాస్, , శ్రావణ్ క, రవి కుమార్, రమేష్, విక్రమ్, నేరెళ్ల నవీన్, మాచర్ల పద్మావతి కిషన్ గౌడ్, న్యాయవాద మిత్రులు, అనంతుల రమేష్ గౌడ్, నీల శ్రీ ధర్, అంబాల వేణు గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కసిఆర్ ఆరోగ్యంగా ఉండాలని అబ్దుల్ నదిషా దర్గాకి గిలాఫ్ చాదర్ పంపిన వినయ్ భాస్కర్

**డిసెంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హన్మకొండ జిల్లా మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయురు ఆరోగ్యాలతో ఉండి మళ్ళీ ముఖ్యమంత్రి గా ప్రజలకి సేవలు అందించాలని కోరుకుంటూ గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ (మిషన్ హాస్పిటల్) లో గర్భిణీ స్త్రీలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సోనీ, షఫీ, అఫ్జల్, మహమూద్, ఖలీల్ అహ్మద్, ఇస్మాయిల్, సర్దార్, అన్వర్, అబ్బు, హుస్సేన్, తస్లీం, అమీనా బీ, నసీర్, ఇఫ్రోజ్, మాజిద్, అజ్జు, భాషి, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కమిషనర్, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలను సమీక్షి ంచారు. మొదటి , రెండో విడతల్లో దాఖలైన నామినేషన్ల వివరాలను తెలుసుకుని, మూడో విడత నామినేషన్ల స్వీకరణ శుక్రవారం ముగియనుండగా ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నామినేషన్ల పరిశీలన, స్వీకరణ ప్రక్రియను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, బ్యాలెట్ బాక్సుల సిద్ధత, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ!!మొదటి దశ పోలింగ్‌కు అవసరమైన బ్యాలెట్ పత్రాలను సంబంధిత ఎంపీడీవోలకు అందజేశామని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు మొత్తం పూర్తయ్యాయని తెలిపారు. వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు, ఓటర్ స్లిపుల పంపిణీ, సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం, టిపోలింగ్ యాప్‌లో డేటా అప్‌డేషన్ పనులు వేగంగా చేస్తున్నామని వివరించారు. ప్రతి మండలంలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఎన్నికల విధుల్లో పనిచేస్తున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పేపర్లు అందజేయడం పూర్తయిందని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు గౌతమి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు, ఏసీపీ రాహుల్ రెడ్డి, డిఆర్ఓ జయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి తదితర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## నవజాత శిశువుల మరణాలపై పట్టింపేది

### బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కొడారి వెంకటేష్



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**
జిల్లాలో వరుసగా జరుగుతున్న నవజాత శిశువుల మరణాలు, శిశువులను ఆరుబయట పడేయడం వంటి హృదయ విదారక సంఘటనలపై సంబంధిత శాఖలు ప్రాథమికంగా కూడా స్పందించకపోవడం అత్యంత విచారకరమని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండు సంవత్సరాల్లో జిల్లాలో నవజాత శిశువులను చెత్తకుప్పల్లో, అటవీ ప్రాంతాల్లో, పబ్లిక్ ప్రదేశాల్లో వదిలివేసిన సంఘటనలు మానవత్వాన్ని అవమానపరుస్తున్నాయని అన్నారు. తుర్కపల్లి మండలం వేల్పల్లి,వెంకటాపురం అటవీ ప్రాంతంలో శిశువును వదిలివేసిన ఘటన, భువనగిరిలో రామస్వామి హోటల్ ముందు కుక్క నోట నవజాత శిశువును ఈడ్చుకెళ్లిన దృశ్యం, బాబు జగ్జీవన్‌రామ్ భవనం ముందు శిశువును కుక్కలు కొరికి చంపిన ఘటన, అలాగే గురువారం భువనగిరి శివారులోని ఓ వెంచర్‌లో మూడు రోజుల ఆడ శిశువును వదిలివేసిన తాజా సంఘటనలు మనిషిలో మానవత్వం కోల్పోతోందనే భావన కలిగిస్తున్నాయని అన్నారు. జిల్లాలో యథేచ్ఛగా జరుగుతున్న లింగ నిర్ధారణ పరీక్షలు, చట్టవిరుద్ధంగా జరుగుతున్న గర్భస్రావాలు, భ్రూణ హత్యలపై అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తున్నదని వెంకటేష్ తీవ్ర విమర్శలు చేశారు. సంఘటన జరిగిన రోజు మాత్రమే హడావిడి, ఆ తర్వాత నిరక్ష్య వైఖరే స్పష్టంగా కనిపిస్తుందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ప్రకారం ప్రతి శిశువుకూ జీవించే హక్కు ఉందని, ఆ హక్కులను రక్షి ంచటం ప్రభుత్వ, సమాజం, సంబంధిత సంస్థల బాధ్యత అని వెంకటేష్ గుర్తు చేశారు. శిశు సంరక్షణకు బాధ్యత కలిగిన అంగన్వాడీలు, ఆశావర్కర్లు, చైల్డ్ లైన్, శిశు గృహాలు, బాలసదనాలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ , ఉమెన్ హబ్, సఖి, డీసిపీఓ, డీడబ్ల్యూఓ, పోలీస్ శాఖ , కార్మిక, రెవెన్యూ శాఖలన్నీ సమగ్రంగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శిశువుల్ని వదిలివేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## భూ భారతి అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

చౌటుప్పల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త




భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా డిస్పోస్ చేయాలన్నారు. పాత రికార్డుల ఆధారంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. సాదాబైనామా దరఖాస్తులకు సంబంధించి అర్హులైన వారు ఉన్నట్లు గుర్తిస్తే, అలాంటి వారికి తగిన న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. చిన్నచిన్న కారణాల వల్ల దరఖాస్తులను తిరస్కరించకుండా, క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలన జరిపి అర్హులుగా నిర్ధారణ అయిన వారి దరఖాస్తులను ఆమోదించాలన్నారు. ఈ కార్యక్రమం ఆర్డీవో వి శేఖర్ రెడ్డి, తహసిల్దార్ వీరాబాయి, డిప్యూటీ తహసిల్దార్ సిద్ధార్థ, ఆర్ ఐ సుధాకర్ రావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాన్ పహాడ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రామావత్ లక్ష్మి శంకర్ నామినేషన్

పాలకవీడు, నవంబర్, 5, ప్రభాతవార్త



పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా రామావత్ లక్ష్మి శంకర్ బిఆర్ఎస్ పార్టీ నుండి జాన్ పహాడ్ క్లస్టర్ లో నామినేషన్ వెయ్యటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ నియోజకవర్గంలో కట్టుదిట్టమైన నిఘా.

... ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా ఆరు చెక్‌పోస్టులు.
..గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాటు..
.. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా..
.... డీఎస్పీ శ్రీనివాసరెడ్డి..



**కోదాడ, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**
స్థానిక సంస్థల ఎన్నికల నేపద్యంలో కోదాడ నియోజకవర్గంలో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోదాడ సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణ, అక్రమ రవాణాల పై జిల్లా ఎస్పీ ఆదేశాల నేపథ్యంలో, ఇతర రాష్ట్రాల నుండి అనుమతి లేకుండా ధాన్యం రాష్ట్రంలోకి ప్రవేశించకుండా ఆరు ప్రధాన చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ చెక్‌పోస్టుల వద్ద 24 గంటలపాటు పోలీస్ సిబ్బంది నిఘా కొనసాగిస్తూ, అన్ని వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్టు వివరించారు. అనుమతి లేకుండా, సరైన పత్రాలు లేకుండా రాష్ట్రంలోకి ధాన్యం రవాణా చేసే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఏడు లారీలు, ఒక ట్రాక్టర్‌పై కేసులు నమోదు చేసినట్టు వెల్లడించారు. సివిల్ సప్లయ్స్ శాఖతో దగ్గరగా సమన్వయం చేస్తూ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందన్నారు. అనుమతి లేకుండా ధాన్యం రవాణా చేస్తే క్షమించేది లేదని, వెంటనే కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న రెండు, మూడు విడతల గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా, శాంతియుతంగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసినట్టు తెలిపారు. కోదాడ నియోజకవర్గం మొత్తం 120గ్రామపంచాయతీలను పరిశీలించి 77 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి, అదనపు బలగాలను మోహరింపజేసి, నిఘాను పెంచామన్నారు . ప్రజల్లో ఎన్నికలపై, శాంతిభద్రతలపై అవగాహన పెంచేందుకు పోలీస్ శాఖ వినూత్న చర్యలు చేప ట్టిందన్నారు. పోలీసుల కళాజాత బృందం గ్రామాల్లో తి రుగుతూ ప్ర జలకు చట్ట పం మైన అవ గాహన, ఎన్నికల నిబంధనలు, అక్రమ రవాణాపై శిక్షలు వంటి అంశాలపై చైతన్యం కల్పిస్తున్నట్టు వివరించారు. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు మరింత బలపడతాయని, అందరూ చట్టాలను గౌరవించి పోలీసులకు సహకరించాలని డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో నేర చర్యలను అరికట్టేందుకు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని, ఎలాంటి ఘటన జరిగిన వెంటనే చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక పహారా బృందాలు, మొబైల్ పార్టీలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఎన్నికల కాలంలో గానీ, సాధారణ రోజుల్లో గానీ, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364